





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 289 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 25 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 289 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 25 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై
# అనుమానాలను నివృత్తి చేయాలి

- ఆ ప్రాజెక్టుతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు..
- వృథా జలాలను మాత్రమే వాడుకుంటాం
- తెలంగాణ అనుమానాలను నివృత్తి చేయండి
- అక్కడ అనుమతి లేని ప్రాజెక్టులకు అడ్డు చెప్పలేదు
- సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు
- ముగిసిన ఏపీ మంత్రి మండలి సమావేశం
- పలు ప్రతిపాదనలకు ఆమోదం



పెన్ పవర్ డెస్క్: పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది." అని అన్నారు.

అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే

కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, విరాళాలకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

---

ఐఏఎస్ ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట..

## ఏపీ నుంచి మళ్లీ తెలంగాణకు కేటాయింపు

- తిరిగి తెలంగాణ రాష్ట్రానికే కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు
- నాలుగు నెలల క్రితం డీఓపీటీ ఉత్తర్వులతో ఏపీకి బదిలీ
- తనను తెలంగాణకే కేటాయించాలని క్యాట్‌లో పిటిషన్
- ఆమ్రపాలి విజ్ఞప్తికి అనుకూలంగా క్యాట్ తీర్పు



పెన్ పవర్ డెస్క్:ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ కేడర్ నుండి తిరిగి తెలంగాణ కేడర్‌కు కేటాయిస్తూ క్యాట్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామంతో ఆమె త్వరలోనే తెలంగాణ ప్రభుత్వంలో బాధ్యతలు

వివరాలు 2లో..

---



# సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు

- ఇటీవల పల్నాడు జిల్లా రెంటపాళ్లలో పర్యటించిన జగన్
- సింగయ్య అనే వ్యక్తి మృతి
- జగన్ ను ఏ2గా చేర్చిన నిందితులు
- వైసీపీ ఆఫీసులో నోటీసులు అందించిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఇటీవల వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి చెందినట్టు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల ఆధారంగానే పోలీసులు ఈ కేసులో సెక్షన్లు మార్చి వైసీపీ అధినేత జగన్ ను కూడా నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో జగన్ ను ఏ2గా పేర్కొన్న పోలీసులు... తాజాగా ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు పోలీసులు నోటీసులతో తాడేపల్లిలోని


వివరాలు 2లో..

---

రిపోర్టర్‌పై దాడి కేసు.. మోహన్ బాబు

## పిటిషన్‌పై విచారణ వాయిదా

- విలేకరిపై దాడి ఘటనలో మోహన్‌బాబుపై కేసు నమోదు
- పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు కొట్టివేతకు పిటిషన్
- విచారణను జూలై 3వ తేదీకి వాయిదా వేసిన ఉన్నత న్యాయస్థానం



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటుడు మోహన్‌బాబుకు సంబంధించిన కేసు విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హైదరాబాద్‌లోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ మోహన్‌బాబు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారం ఈ పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా, న్యాయస్థానం తదుపరి విచారణను జూలై 3వ తేదీకి వాయిదా వేసింది.

వివరాలు 2లో..

---

ఆ విమానం బ్లాక్ బాక్స్ ను

## విదేశాలకు పంపలేదు

- అహ్మదాబాద్ విమాన ప్రమాద బ్లాక్ బాక్స్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ
- బ్లాక్ బాక్స్ విదేశాలకు పంపారన్నది కేవలం ఊహాగానాలేనని వెల్లడి
- భారత్‌లోనే ఏఏఐబీ ఆధ్వర్యంలో బ్లాక్ బాక్స్ విశ్లేషణ జరుగుతోందని స్పష్టం
- ప్రమాద కారణాలపై దర్యాప్తునకు ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు



పెన్ పవర్ డెస్క్: అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దానిని పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025'

వివరాలు 2లో..

---

## ఒకరిని పరామర్శించేందుకు వచ్చి... ముగ్గురిని చంపేశారు

### జగన్ పై శ్రీకృష్ణదేవరాయలు ఫైర్

- మాజీ స్పీకర్ కోడెల విగ్రహావిష్కరణలో టీడీపీ నేతల వ్యాఖ్యలు
- బెట్టింగ్ రాయుడి కుటుంబాన్ని పరామర్శించడం సిగ్గుచేటన్న కన్నా
- పరామర్శ పేరుతో జగన్ అలజడి సృష్టించారన్న కృష్ణదేవరాయలు



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ఇటీవల పల్నాడు జిల్లాలో చేపట్టిన పరామర్శ యాత్ర తీవ్ర వివాదాస్పదంగా మా రింది. ఈ పర్యటన సందర్భంగా జరిగిన ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు మరణించడంపై తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు

వివరాలు 2లో..

---

## వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు



- గుంటూరు మిర్చి యార్డు పర్యటన వివాదం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అనుమతి లేకుండా ప్రసంగించారని ఆరోపణ
- జగన్‌తో పాటు అంబటి, మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు
- 41ఏ నోటీసులు జారీ చేసిన నల్లపాడు పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలు 2లో..

---

ఏపీ వార్డు సచివాలయ ఉద్యోగుల

## బదిలీలపై ఆంక్షల తొలగింపు

- ఉద్యోగులకు బదిలీల్లో ఊరట కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం
- సొంత మండలానికి బదిలీపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసిన సర్కార్
- పనిచేస్తున్న పట్టణంలోని ఇతర వార్డులకు, ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలకు బదిలీకి అర్హత
- ప్రభుత్వ నిర్ణయంపై గ్రామ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి అసంతృప్తి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని వార్డు సచివా లయ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. బదిలీలకు సంబంధించి వెసులుబాటు కల్పించే నిర్ణయం తీసుకుంది. బదిలీలకు సంబంధించి ప్రస్తుతం అమలు చేస్తున్న నిబంధనలను సడలిస్తూ ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 2లో..

---

## అది ఫేక్ వీడియో అంటారా?... జగన్‌పై షర్మిల ఫైర్



- నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పర్యటనలో సింగయ్య మృతి ఘటనపై తీవ్ర ఆవేదన, బాధ్యత జగన్‌దేనని ఆరోపణ
- జగన్‌కు నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నల వర్షం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నాడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ

వివరాలు 2లో..

---

## మహంకాళి బోనాలు... గత ఏడాది తప్పులు పునరావృతం కావొద్దని మంత్రి పొన్నం ఆదేశాలు

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఏర్పాట్లపై పొన్నం సమీక్ష
- రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విన్నపం
- అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశం

పెన్ పవర్ డెస్క్:సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను అత్యంత వైభవంగా, విజయవంతంగా ని ర్వహించేందుకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ, స్థానికులు, భక్తుల భాగస్వా మ్యం ఎంతో కీలకమని ఆయన నొక్కిచెప్పారు.జూలై 13, 14 తేదీలలో జరగనున్న ఉజ్జయిని

వివరాలు 2లో..



---

## చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం

- పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో చైనా పాత్రపై ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసలు
- సీపెక్ ప్రాజెక్టుల పూర్తికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన పాక్ ప్రధాని
- చైనా రాయబారితో భేటీలో పలు కీలక అంశాలపై చర్చించిన షెహబాజ్ షరీఫ్
- ప్రాంతీయ భద్రత, ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై కూడా చర్చ



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కాళ్లకు సిర సలుపు

శరీరంలోని ఇతర భాగాల కన్నా కాళ్ల మీద అక్కడక్కడా చర్మం రంగు ముదురుగా, నల్లగా అవుతోందా? గంట కన్నా ఎక్కువసేపు నిల్చోవటానికి ఇబ్బంది పడుతున్నారా? నడుస్తున్నప్పుడు కాళ్లు ఉబ్బుతున్నాయా? కొంచెం దూరం నడవగానే కాళ్లలో ఒత్తిడి లేదా అలసిపోయినట్టుగా అనిపిస్తోందా? అయితే జాగ్రత్త పడాల్సిందే. దీర్ఘకాలంగా కాలి సిరలు దెబ్బతినటం, సరిగా పనిచేయకపోవటం (క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియెన్సీ- సీవీఐ) వల్ల ఇలాంటి ఇబ్బందులే పొడసూపుతాయి. కాళ్లు, పాదాల మీద గుండ్రంగా లేదా మచ్చలు మచ్చలుగా నల్లగా అవుతుంటే చాలామంది చర్మ సమస్యనుకుంటారు. ఇలా సిర జబ్బును నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఒంట్లో అన్ని అవయవాల మాదిరిగానే కాళ్లు, పాదాలకూ ఆక్సిజన్ అవసరం. ఇది ధమనుల ద్వారా ప్రసరించే 'మంచి' రక్తం ద్వారానే అందుతుంది. దీనిలోని ఆక్సిజన్‌ను కండరాలు వినియోగించుకున్న తర్వాత మిగిలిన 'చెడు' రక్తం సిరల ద్వారా గుండెకు, అక్కడి నుంచి ఊపిరితిత్తులకు చేరుతుంది. సాధారణంగా మనం శ్వాస ద్వారా పీల్చుకున్న ఆక్సిజన్‌ను ఊపిరితిత్తులు రక్తంలోకి చేరవేస్తాయి. అదే సమయంలో రక్తంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, బయటకు వెళ్లగొడతాయి. ఆక్సిజన్‌తో నిండిన మంచి రక్తం ఊపిరితిత్తుల నుంచి గుండెకు చేరుకుంటుంది. దీన్ని గుండె పంప్ చేసి శరీరంలోని అన్ని భాగాలకు అందేలా చేస్తుంది. ఇదో నిరంతర ప్రక్రియ. అంటే ఒకరకంగా సిరలు డ్రైనేజీ వ్యవస్థ మాదిరిగా పనిచేస్తాయన్నమాట. ఏ కారణంతోనైనా కాలి సిరల పనితీరు దెబ్బతింటే ఈ డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలుతుంది. ఫలితంగా చెడు రక్తం పైకి వెళ్లకుండా కాళ్ల కింది భాగంలోనే పోగుపడుతూ వస్తుంది. ఇదే సిర జబ్బు (సీవీఐ)కు దారితీస్తుంది. నిజానికిది అంత ప్రమాదకరమైంది, హానికరమైంది కాదు. కానీ నొప్పితో తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. రోజువారీ పనులకూ ఆటంకం కలిగిస్తుంది. కొందరికి తీవ్రంగానూ పరిణమించొచ్చు. మొదట్లో కాళ్లు ఉబ్బుతాయి. క్రమంగా చర్మం రంగు మారి, నల్లటి మచ్చలు ఏర్పడతాయి. సమయానికి చికిత్స తీసుకోకపోతే పైపైన మచ్చలు చర్మం లోపలికీ చేరుకుంటాయి. వాటి సైజు పెద్దగా అవుతుంది. చివరికి పుండ్లు పడతాయి. కొన్నిసార్లు వీటికి చికిత్స చేయటమూ కష్టమవుతుంది.

**కారణాలేంటి?**

దీర్ఘకాలంగా లోపలి సిరల్లో రక్తం గడ్డల మూలంగా చర్మం నల్లబడటం

సీవీఐ కారణంగా చర్మం మీద నల్లటి మచ్చలు ఏర్పడటం

చర్మం నలుపును నిర్లక్ష్యం చేయటం వల్ల పుండ్లు పడటం

కాలి సిరల్లో కవాటాలుంటాయి. రక్తం పైకి వెళ్లగానే మూసుకోవటం వీటి ప్రత్యేకత. ఇలా రక్తం కిందికి జారకుండా చూస్తాయి. ఇవి సరిగా పనిచేయకపోవటమే సిర జబ్బుకు మూలం. కవాటాలు దెబ్బతింటే సరిగా మూసుకోవు. దీంతో గురుత్వాకర్షణ ప్రభావంతో రక్తం పైకి వెళ్లటం కష్టమవుతుంది. కిందికి జారి అక్కడే పోగు పడుతుంది. సిర జబ్బుకు రకరకాల అంశాలు కారణమవుతుంటాయి. అన్నింటికన్నా ముఖ్యమైంది కాలి లోపలి సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడటం (డీవీటీ). ఇది గలవారికి సీవీఐ ముప్పు ఎక్కువ. కొన్నిసార్లు డీవీటీ తగ్గినా రక్తం గడ్డలు పూర్తిగా కరగకపోవచ్చు. ఒకవేళ కరిగినా కవాటాలను దెబ్బతీయొచ్చు. దీంతో చెడు రక్తం పైకి వెళ్లే ప్రక్రియ అస్తవ్యస్తమవుతుంది. డీవీటీ గల కొందరిలో రక్తం గడ్డలు సిరల్లో శాశ్వతంగానూ ఉండిపోవచ్చు. దీంతో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని చర్మం రంగు మారుతుంది. నడకను, వ్యాయామాన్ని చులకనగా చూడటమూ కారణమే. పిక్కను రెండో గుండెగా అభివర్ణిస్తుంటారు. పిక్కలోని కండరాలూ పంప్ మాదిరిగా పనిచేస్తాయి మరి. ఇవి సంకోచిస్తూ సిరల్లోని రక్తాన్ని పైకి నెడతాయి. నడక, వ్యాయామం చేయకపోతే కండరాల పంపింగ్ సామర్థ్యం కుంటు పడుతుంది. దీంతో చెడు రక్తం అక్కడే పోగుపడుతుంది. కొందరిలో కవాటాలు వెడల్పు కావటంతోనూ అవి సరిగా మూసుకోకపోవచ్చు.

కొందరికి పుట్టుకతోనే కాలి సిరలు సరిగా ఏర్పడకపోవచ్చు. లోపలి సిరలు అసలే ఉండకపోవచ్చు కూడా. ఇలాంటివారికి చిన్న వయసులోనే సిర జబ్బు ముంచుకొస్తుంది.

లక్షణాలు ఇవీ..

కాళ్లు బరువుగా, నొప్పిగా లేదా అలసినట్టు అనిపించటం.

రాత్రిపూట పిక్కలు పట్టేయటం.

నిల్చున్నప్పుడు నొప్పి తీవ్రం కావటం, పాదాలు పైకి పెట్టినప్పుడు హాయిగా అనిపించటం.

కాళ్లలో దురద పెట్టినట్టు, మండినట్లు, సూదులు పొడుస్తున్నట్టు అనిపించటం.

కాళ్ల కింది భాగం, మడమలు ఉబ్బటం. ముఖ్యంగా కొద్దిసేపు నిల్చున్న తర్వాత, సాయంత్రం వేళ ఉబ్బటం.

కాళ్లు లేదా పాదం మీది చర్మం దురద పెట్టటం లేదా పొలుసులు కట్టటం.

చర్మం కళ తప్పటం, రంగు మారటం. నల్లటి మచ్చలు ఏర్పడటం.

పుండ్లు పడటం, పుండ్లు త్వరగా మానకపోవటం.

సిరలు ఉబ్బి, మెలికలు తిరిగినట్టు కనిపించటం (వెరికోజ్ వీన్స్).

**నిర్ధారణ ఎలా?**

కాలి కింది భాగాల్లో చర్మం ముదురు రంగులోకి మారుతున్నా, నల్లగా అవుతున్నా కారణమేంటన్నది గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు కొన్ని పరీక్షలు ఉపయోగపడతాయి. జబ్బు నిర్ధారణకే కాకుండా సరైన చికిత్సను ఎంచుకోవటానికీ ఇవి తోడ్పడతాయి.

వీనస్ డాప్లర్ స్టడీ: దీన్నే వీనస్ డాప్లర్ అల్ట్రాసౌండ్ పరీక్ష అనీ అంటారు. ఇది శబ్ద తరంగాల సాయంతో సిరల దృశ్యాలను తీస్తుంది. ఎక్కడెక్కడ సిరలు దెబ్బతిన్నాయో, అడ్డంకులున్నాయో తెలుస్తాయి.

ఎంఆర్ఐ వీనోగ్రామ్: ఇది సిరలను, వాటిల్లో రక్త ప్రసరణ తీరును తెలుసుకోవటానికి తోడ్పడుతుంది.

వీనస్ యాంజియోగ్రఫీ: అవసరమైతే ఇదీ చేయాల్సి ఉంటుంది. ఇందులో సిరల్లోకి వర్ణద్రవ్యాన్ని ఇచ్చి, ఎక్స్‌రే ద్వారా పరిశీలిస్తారు. దీంతో లోపల అడ్డంకులు, మార్గం సన్నబడటం వంటి మార్పులు బయటపడతాయి.

రక్త పరీక్షలు: కొన్నిసార్లు రక్తం గడ్డలు కడుతోందా? ఇవి అసాధారణంగా ఉన్నాయా? అనేవి తెలుసుకోవటానికి ప్రత్యేక రక్త పరీక్షలూ అవసరమవుతాయి.

**ఏంటీ చికిత్స?**

చాలామందికి మందులు, జీవనశైలి మార్పులు, వ్యాయామాలు, కంప్రెషన్ సాక్స్‌తోనే సిర జబ్బు నయమవుతుంది. సమస్య ముదురుతున్న తీరు, ఇతర జబ్బులను బట్టి చికిత్సలను నిర్ణయిస్తారు. సిరల్లో రక్త ప్రసరణను మెరుగు పరచటం, పుండ్లు మానేలా, పుండ్లు తిరగబెట్టకుండా చూడటం, చర్మం ఆకర్షణీయంగా కనిపించేలా చేయటం, నొప్పి, వాపు తగ్గించటం వీటి ఉద్దేశం.

జీవనశైలి మార్పులు: గుండె కన్నా పాదాలు 10 లేదా 12 అంగుళాల ఎత్తుగా ఉండేలా చూసుకుంటే కాలి సిరల్లో పీడనం తగ్గుతుంది. కాబట్టి పడుకునేటప్పుడు పాదాల కింద ఒకట్రెండు దిండ్లు పెట్టుకోవటం మంచిది. పగటి పూట కూడా ఇలా చేయొచ్చు.

రోజూ క్రమం తప్పకుండా ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల దూరం నడవాలి. దీంతో పిక్క కండరాలు సంకోచించి, రక్తం పైకి వెళ్లటానికి వీలవుతుంది. పిక్క కండరాలను బలోపేతం చేసే.. పాదాలు, మడమలను వంచే వ్యాయామాలూ మేలు చేస్తాయి.

అధిక బరువుతో సిరల మీద ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. కవాటాలు దెబ్బతినే ప్రమాదముంది. కాబట్టి బరువు అదుపులో ఉంచుకోవాలి.

కంప్రెషన్ సాక్స్: పగటి పూట కాళ్లకు కంప్రెషన్ సాక్స్ విధిగా ధరించాలి. ఇవి లేకుండా నడవరాదు. ఈ ప్రత్యేకమైన సాక్స్ మడమ వద్ద బిగుతుగా పైకి వెళ్తున్నకొద్దీ వదులుగా ఉంటాయి. ఇలా ఇవి కండరాలను నొక్కి పట్టటం వల్ల కాళ్లలో రక్తం పై వైపునకు కదులుతుంది. కిందికి జారటం తగ్గుతుంది. కాళ్లలో అసౌకర్యం, వాపు తగ్గుతాయి.

మందులు, చికిత్సలు: చర్మం ఇన్‌ఫెక్షన్, పుండ్లు తగ్గటానికి యాంటీబయాటిక్స్ అవసరమవుతాయి. రక్తం గడ్డలు తగ్గటానికి, నివారించటానికి రక్తాన్ని పలుచగా చేసే మందులు కూడా వేసుకోవాల్సి ఉంటుంది.

దెబ్బతిన్న సిరలోకి ద్రావణాన్ని ఎక్కించే స్క్లెరోథెరపీ.. రేడియో తరంగాలు లేదా లేజర్ సాయంతో సిరను వేడి చేసి, మూసేసే ఎండోవీనస్ థర్మల్ ఎబ్లేషన్ ప్రక్రియలూ అందుబాటులో ఉన్నాయి.

సర్జరీ: జీవనశైలి మార్పులు, మందులతో ఫలితం కనిపించకపోతే సర్జరీ చేయాల్సి ఉంటుంది. దెబ్బతిన్న కవాటాలను సరిచేయటం (వీనస్ వాల్వులోప్లాస్టీ), చంకలోని సిరను తెచ్చి అతికించటం (ఆగ్జిలరీ వీన్ ట్రాన్స్‌ఫర్), దెబ్బతిన్న చోటుకు అటూ ఇటూ కొత్త సిరను అతికించటం (వీనస్ బైపాస్) వంటి పద్ధతులు ఉపయోగపడతాయి. కాళ్ల వాపు తగ్గకపోయినా, సిరల లోపలి మార్గం సన్నబడినా ఇప్పుడు సిరల్లో స్టెంట్ వేయటమూ అందుబాటులో ఉంది. దీంతో రక్తం పైకి ప్రసారమయ్యే ప్రక్రియ పుంజుకుంటుంది. దీన్ని చిన్న కోతతోనే చేస్తారు. పైకి పెద్దగా మచ్చేమీ పడదు.

నివారించుకోవచ్చా?

అన్నిసార్లూ సిర జబ్బును నివారించుకోలేకపోవచ్చు. కానీ కొన్ని జీవనశైలి మార్పులతో ముప్పును తగ్గించుకోవచ్చు.

పొగ తాగటం, పొగాకు నమలటం వంటి అలవాట్లుంటే మానెయ్యాలి.

బిగుతైన దుస్తులు, బెల్టులు ధరించటం మానెయ్యాలి.

అప్పుడప్పుడంటే ఏమో గానీ ఒక అలవాటుగా ఎత్తు మడమల చెప్పులు, షూ ధరించొద్దు.

మరీ ఎక్కువసేపు కూర్చోవటం లేదా నిల్చోవటం చేయొద్దు.

బరువు అదుపులో ఉంచుకోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. అయితే ఊబకాయం వంటి సిర జబ్బు ముప్పు కారకాలు గలవారు మోకీళ్లను తరచూ కుదుపులకు గురిచేసే గెంతటం, తాడాట వంటి వ్యాయామాలు చేయరాదు. బరువులు ఎత్తటం, కుదుపులకు గురిచేయని వ్యాయామాలైతే సిరలకు ఎంతో మేలు చేస్తాయి.

# చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం వచ్చిందంటే, అందుకు చైనా అందించిన ఆర్థిక, ద్రవ్యపరమైన సహాయమే ప్రధాన కారణమని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అన్నారు. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపెక్) కింద చేపట్టిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బీజింగ్‌తో కలిసి పనిచేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్‌తో జరిగిన సమావేశంలో షెహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.పాకిస్థాన్, చైనా మధ్య ఉన్న చారిత్రక, బలమైన, అన్ని కాలాల్లోనూ కొనసాగే వ్యూహాత్మక సహకార భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కొనసాగుతున్న సీపెక్ ప్రాజెక్టుల విజయవంతమైన అమలు కోసం చైనాతో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ పూర్తిగా నిబద్ధతతో ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెషావర్, కరాచీల మధ్య రైలు మార్గాన్ని ఆధునీకరించే ఎంఎల్-1 (మెయిన్ లైన్-1) రైల్వే ప్రాజెక్ట్, కారకోరం హైవే పునర్నిర్మాణం, గ్వాదర్ పోర్ట్ కార్యాచరణ, అలాగే వ్యవసాయం, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో సహకారం వంటి కీలక ప్రాజెక్టులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు."పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, దేశ స్థూల ఆర్థిక దృక్పథాన్ని మెరుగుపరచడానికి చైనా నిరంతరం అందిస్తున్న ఆర్థిక సహాయానికి పాకిస్థాన్ తరఫున ప్రధాని షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు" అని అధికారిక ప్రకటన పేర్కొంది. ఇది తమ ప్రభుత్వ సామాజిక-ఆర్థిక అభివృద్ధి అజెండాకు చాలా కీలకమని ఆయన అన్నారు.

60 బిలియన్ డాలర్లకు పైగా విలువైన సీపెక్ ప్రాజెక్టు గ్వాదర్ పోర్టును చైనాలోని జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌తో కలుపుతుంది. బీజింగ్ చేపట్టిన ప్రపంచ మౌలిక సదుపాయాలు, పెట్టుబడి కార్యక్రమమైన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)లో సీపెక్ అతిపెద్ద భాగస్వామ్యంగా పరిగణించబడుతోంది. 2013లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు విలువ కాలక్రమేణా 62 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. అయితే, ఈ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా వెళుతుండటంతో భారత్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.షరీఫ్, జియాంగ్‌ల మధ్య జరిగిన ఈ సమావేశంలో ప్రాంతీయ భద్రతా పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సంక్షోభానికి చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుత పరిష్కారం కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా ప్రతి దౌత్య వేదికపై పాకిస్థాన్ పోషిస్తున్న చురుకైన, సానుకూల పాత్రను చైనా రాయబారి ప్రశంసించినట్లు ప్రకటన వెల్లడించింది.

# ఐఏఎస్ ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట.. ఏపీ నుంచి మళ్లీ తెలంగాణకు కేటాయింపు

- మొదటి పేజీ తరువాయి

చేపట్టే అవకాశం ఉంది.

కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ) జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమ్రపాలి దాదాపు నాలుగు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు వెళ్లారు. అయితే, దీనిని సవాల్ చేస్తూ, తనను తెలంగాణకు కేటాయించాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన క్యాట్,

ఇరుపక్షాల వాదనలు విన్నది. అనంతరం, ఆమ్రపాలి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ ఆమెకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.

# ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు

- మొదటి పేజీ తరువాయి

(హెలికాప్టర్లు, చిన్న విమానాల సదస్సు 2025) సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఏఏఐబీ విచారిస్తోంది," అని ఆయన స్పష్టం చేశారు.

జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఏఏఐబీ సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు. "ఏఏఐబీని దర్యాప్తు చేయనివ్వండి, పూర్తి ప్రక్రియను అనుసరించనివ్వండి" అని ఆయన సూచించారు.

ఈ దుర్ఘటన జరిగిన వెంటనే, ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ప్రమాదానికి ముందు క్షణాల్లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి బ్లాక్ బాక్స్ డీకోడింగ్ చాలా కీలకమని మంత్రి గతంలోనే పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ నిపుణులు బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

# ఏపీ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఆంక్షల తొలగింపు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం.. వార్డు సచివాలయ ఉద్యోగులు ఇకపై తమ సొంత మండలానికి బదిలీపై వెళ్లవచ్చు. దీంతోపాటు, ప్రస్తుతం పనిచేస్తున్న పట్టణంలోని ఇతర వార్డులకు లేదా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇతర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు బదిలీ అయ్యేందుకు కూడా అవకాశం కల్పించింది. ఇదివరకున్న నిబంధన ప్రకారం సొంత మండలానికి బదిలీపై వెళ్ళే అవకాశం లేదు. ఈ మార్పు వల్ల చాలా మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు.అయితే, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీ విషయంలో వెసులుబాటు కల్పించడంపై గ్రామ సచివాలయ ఉద్యోగుల నుంచి భిన్నమైన స్పందన వ్యక్తమవుతోంది. తమకు కూడా ఇదే తరహాలో బదిలీ నిబంధనలను సడలించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఒకే శాఖకు చెందిన ఉద్యోగుల విషయంలో రెండు వేర్వేరు నిబంధనలు అమలు చేయడం సరైన పద్ధతి కాదని వారు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో, తమకు కూడా సొంత మండలాల్లో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ అన్ని జిల్లా, మండల కేంద్రాల్లోని సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరిణామం సచివాలయ ఉద్యోగుల వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఒకరిని పరామర్శించేందుకు వచ్చి... ముగ్గురిని చంపేశారు

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పరామర్శ పేరుతో జగన్ అరాచకాన్ని సృష్టించారని వారు ఆరోపించారు.మంగళవారం పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొత్తూరులో టీడీపీ సీనియర్ నేత, దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో ఒక బెట్టింగ్ రాయుడి కుటుంబాన్ని పరామర్శించడానికి వైఎస్ జగన్ వెళ్లడం సిగ్గుచేటని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. పరామర్శ పేరుతో వచ్చి, జగన్ అరాచకం సృష్టించారని ఆయన మండిపడ్డారు. వైసీపీ ఉప సర్పంచ్ నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్యకు కూడా జగనే కారణమని కన్నా ఆరోపించారు. తాజాగా ఆయన పర్యటన వల్ల ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ, రెంటపాళ్లలో పరామర్శ పేరుతో వైఎస్ జగన్ సత్తెనపల్లిలో అలజడి సృష్టించారని ఆరోపించారు. జగన్ భారీ కాన్వాయ్‌తో అట్టహాసంగా చేసిన ర్యాలీ కారణంగా ట్రాఫిక్ నిలిచిపోయి, అంబులెన్స్‌కు దారి దొరక్క ఒకరు మరణించారని తెలిపారు. మరో ఇద్దరు కూడా ఇదే పర్యటన వల్ల చనిపోయారని ఆయన వివరించారు. ఒకరిని పరామర్శించడానికి వచ్చి, ముగ్గురి మరణానికి కారణమయ్యారని జగన్‌పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

### రిపోర్టర్‌పై దాడి కేసు.. మోహన్ బాబు పిటిషన్‌పై విచారణ వాయిదా

- మొదటి పేజీ తరువాయి

గతంలో రంజిత్ అనే విలేకరిపై దాడి చేశారన్న ఆరోపణలతో మోహన్‌బాబుపై పహాడీషరీఫ్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును కొట్టి వేయాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఇదే కేసుకు సంబంధించి మోహన్‌బాబుకు ఇదివరకే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# అది ఫేక్ వీడియో అంటారా?... జగన్‌పై షర్మిల ఫైర్

- మొదటి పేజీ తరువాయి

జగన్ ప్రజలను వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు.

మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషాద ఘటనపై షర్మిల స్పందించారు. జగన్ కారు సైడ్ బోర్డుపై నిలబడి ప్రయాణించడం మొదటి తప్పని, ఆయన షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు.జగన్ తీరును తూర్పారబడుతూ షర్మిల, "జగన్‌కు ఏ నిబంధనలు, ఆంక్షలు వర్తించవా? మూడు వాహనాలకు అనుమతి ఉంటే, ఏకంగా ముప్పై వాహనాలతో వెళుతున్నారు. కార్ల కింద అమాయకులను నలిపేస్తూ, మానవత్వం గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై సమాధానం చెప్పే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె దుయ్యబట్టారు. "రుషికొండలను ఎందుకు బోడిగా మార్చారు? మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి, మద్యం కుంభకోణానికి ఎందుకు పాల్పడ్డారు?" అంటూ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి నిలబెట్టాల్సిన అవసరం ఉందని భావించే అధిష్ఠానం తనను ఇక్కడికి పంపిందని షర్మిల తెలిపారు. తనకు, జగన్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలతో పోలిస్తే చాలా చిన్నవని ఆమె అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే తమ మధ్య విభేదాలు తలెత్తాయని ఆమె వెల్లడించారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడగలిగే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ ప్రధాన కార్యలయానికి వెళ్లారు. అక్కడ వైసీపీ కార్యాలయ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు అందించారు. అంతేకాదు, సింగయ్య మృతికి కారణమైనదిగా భావిస్తున్న ఫార్చ్యూనర్ (%ూా 40 ఱం% 2349) వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

# వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

పూర్తి వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో సూచించారు.కాగా, పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలోనూ జగన్‌పై కేసు నమోదైన విషయం విదితమే. తాజాగా గుంటూరు మిర్చి యార్డు ఘటనతో ఆయనపై మరో కేసు నమోదైనట్లయింది.

## మహంకాళి బోనాలు... గత ఏడాది తప్పులు పునరావృతం కావొద్దని మంత్రి పొన్నం ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఉదయం దేవాలయ ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయా శాఖలు చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, వారికి ఆతిథ్యం ఇవ్వడంలో నగర ప్రజలు ఎప్పుడూ ముందుంటారని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని మంత్రి కోరారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో, తలపై బోనాలతో అమ్మవారి దర్శనానికి వచ్చే మహిళా భక్తులకు ప్రాధాన్యతనిచ్చి, వారు త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలని, వీఐపీలు సైతం ఇందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ఏడాది ఎదురైన చిన్న చిన్న సమస్యలను సమీక్షించుకొని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ముఖ్యంగా దేవాలయం లోపల, వెలుపల విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. గోల్కొండ, బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, లాల్ దర్వాజ బోనాలతో పాటు నగరంలోని సుమారు 3000 దేవాలయాల వద్ద జాతరలను విజయవంతం చేసేందుకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో అదనపు మంచినీటి సరఫరా చేయాలని జలమండలి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో పూర్తిగా సీసీ రోడ్లు, అవసరమైన చోట్ల బీటీ రోడ్లు నిర్మించాలని కోరారు. గతంలో ఇక్కడ పనిచేసి, అనుభవం ఉన్న పోలీస్ ఇన్ స్పెక్టర్లను నియమిస్తే బందోబస్తు ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా ఉంటాయని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో దేవదాయ శాఖ కమిషనర్ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ హరిచందన, జాయింట్ కమిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ జోయల్ డేవిస్, డీసీపీ రష్మి పెరుమాళ్, డిప్యూటీ మేయర్ మోతె శోభన్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ చీర సుచిత్ర, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, జలమండలి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ఫుట్ పాత్ లపై దుకాణాలు పట్టించుకోని పంచాయతీ అధికారులు

## పాదాచారులకు ఇబ్బంది- ట్రాఫిక్ సమక్షం

## దారిపొడవునా దుకాణాలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 24**

మండలంలో నూకవరం, పోకూరు, అయ్యవారి పల్లి, మాలకొండ గ్రామంలో హైవే రోడ్డు 167 బి పక్కన ఫుట్ పాత్ లను పాదచారుల కోసం

ఏర్పాటు చేసినవి. కానీ, నేడు అవి అవి వ్యాపార సముదాయాలుగా మారిపోయాయి. చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఫుట్పాత్లపై దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల పాదచారులకు నడవడానికి స్థలం లేక రహదారులపై నడవాల్సి వస్తోంది. ఇది ప్రమాదాలకు దారి తీస్తోంది. ఫుట్పాత్లపై దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. పాదచారులు రహదారులపై నడవాల్సి వస్తోంది. రద్దీ సమయాల్లో ఇది మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఫుట్పాత్లపై దుకాణాలు ఉండటం వల్ల వాహనదారులు రహదారులపైకి రావాల్సి వస్తోంది. ఇది ట్రాఫిక్ సమస్యలను మరింత పెంచుతోంది. ఫుట్పాత్లపై దుకాణాలు ఉండటం వల్ల చెత్తాచెదారం ఎక్కువగా పేరుకుపోతోంది. ఇది పరిసరాల పరిశుభ్రతకు విఘాతం కలిగిస్తోంది. ఫుట్పాత్లపై దుకాణాలు ఏర్పాటు చేసుకున్న చిరువ్యాపారుల జీవనోపాధి ప్రశ్నార్థకం అవుతుంది. వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యకు పరిష్కారంగా, ప్రభుత్వం చిరు వ్యాపారులకు ప్రత్యేకంగా హాకర్స్ జోన్లను ఏర్పాటు చేయాలి. అలాగే, ఫుట్పాత్లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పాదచారులకు సౌకర్యవంతమైన నడక మార్గాలను ఏర్పాటు చేయడం కూడా అవసరం. మురికి కాలువలు, పరిసరాల పరిశుభ్రత పట్టించుకోని పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువలు చెత్తాచెదారంతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**ఫుట్పాత్లపై దుకాణాలు..:** కాలువ పైనే వెలసిన దుకాణాలు రహదారిపై పార్కింగ్ చేసిన వాహనాల దెబ్బకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది సరిగ్గా విధులు నిర్వహించడం లేదు. కాలువలను శుభ్రం చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. చెత్తను సకాలంలో తొలగించడం లేదు. మురుగునీటి దుర్వాసనతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వర్షం వస్తే కాలువలు పొంగిపొర్లి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తాయని చెబుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఫుట్పాత్ల పై ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్ ప్రకాశం

# పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

## ఇందుకు పట్టణ ప్రజల సహకరించాలి

## ప్లాస్టిక్ వ్యర్థాలను ,ఇతరత్రా వస్తువులను, డ్రైనేజీ వేయవద్దు

## చెత్త సేకరించే బండ్ల వద్దనే తడి, పొడి చెత్తను అందజేయాలి

## గిద్దలూరు కమీషనర్ రమణ బాబు.







**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 24**

గిద్దలూరు పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నసమని మున్సిపల్ కమీషనర్ ఈ వి . రమణ బాబు తెలిపారు. వర్షాలు కురిస్తుండటం వలన డ్రైనేజీలో మురికి నీరు సరిగా పారిపోవటంలేదని తెలిపారు. అయితే ప్రజలు కూడా తమకు సహకరించాలని కమీషనర్ కోరారు. పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో కొందరు ప్లాస్టిక్ , ఇతరత్రా వ్యర్థాలను డ్రైనేజీలో వేస్తుంటారని ఫలితంగా చప్టాలు, ఉన్నప్రాంతాల్లో ప్లాస్టిక్ , ఇతరత్రా వ్యర్థాలు ఇరుక్కుపోయి మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడుతుందన్నారు. మున్సిపాలిటిలో వీధి వీధి కి మీ ఇంటి వద్దకే చెత్త సేకరించే బండ్లతో కార్మికులు వస్తున్నారని వారికి తడి , పొడి చెత్తను వేరు వేరుగా అందిస్తే వారు తీసుకెళ్తారని , తెలిపారు ఈ అవకాశం నిత్యం సద్వినియోగం చేసుకోవాలి తప్ప డ్రైనేజీలో వ్యర్థాలను వేయరాదన్నారు. తాము పట్టణం లో పర్యటన చేస్తే ఏ డ్రైనేజి ని చూసినా డ్రైనేజీలో ప్లాస్టిక్ , ఇతరత్రా వ్యర్థాలు కనిపించాయని పేర్కొన్నారు. సైడ్ కాలువల్లో పూడికను తీసేది కూడా మనుషులే అనే అవగహన ఉండాలన్నారు. సైడ్ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు , పాతగుడ్డలు , వాడేసిన ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరి బొండాలు, వేస్తున్నారని , ఫలితంగా ఆవ్యర్థాలు ఎక్కడో ఒక చోట పేరుకుపోయి మురుగునీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయన్నారు. ఈ పరిస్థితి ఎక్కువగా కాలువల మలుపుల వద్ద సైడ్ కాలువల పై అక్కడక్కడా చపట్టాల వద్ద జరుగుతుందన్నారు. ఈపరిస్థితిని అధిగమించే కృషి చేస్తున్నామన్నారు. కానీ ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. కాకుండా పలు ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేసే సమయంలో ఇసుక , కంకర ,మట్టిలాంటవి పడుతూండటం వల్ల సైడ్ కాలువల్లో పూడిక చేరి మురుగు ప్రవాహం కు అడ్డంకిగా మారుతుందన్నారు. దీనివలన సైడ్ కాలువల్లో మురుగు నీరు ప్రవాహానికి ఆటంకం ఏర్పడి మురుగు నీరు రోడ్లపైకి వసుందన్నారు. నిత్యం పలు వీధుల్లో సైడ్ కాలువలను కార్మికులు శుభ్రం చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు మున్సిపాలిటీకి సహకరించి మీవీధికి , మీ ఇంటి వద్దకు చెత్త సేకరించే బండ్ల వద్దనే చెత్తనే అందించాలన్నారు. ప్రజల భాస్వమ్యం వస్తే పరి శుభ్రమైన గిద్దలూరు ను చేసుకుందామన్నారు.

# బంగారు బాల్యం సర్వే పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 24**

బంగారు బాల్యం యాప్ ఆధారిత సర్వేను పది రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ సమస్యల బారిన పడే (వల్నరబుల్ ) చిన్నారుల గుర్తింపుతో పాటు ఆధార్ కార్డుల రిజిస్ట్రేషన్ , బడి వయసు పిల్లలు అందరూ బడిలో ఉండేలా తీసుకోవలసిన చర్యలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. యాప్ లో పొందుపరచిన వివిధ ప్రమాణాల ప్రకారం వల్నరబుల్ చిన్నారుల గుర్తింపు ప్రక్రియను 10 రోజుల్లోగా అన్ని మండలాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్ళలోని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వల్నరబుల్ పిల్లల వివరాలను ఇందులో నమోదు చేయాలని చెప్పారు. ఇతర ఆవాస ప్రాంతాలలోని ఈ విధమైన పిల్లలను మహిళా సంరక్షణ కార్యదర్శులు గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా తమ పరిధిలో సర్వే పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సమన్వయంతో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఈ తరహా పిల్లలను గుర్తించే బాధ్యతను నోడల్ ఆఫీసరుగా ఒక టీచరుకు అప్పగించాలని ఆమె చెప్పారు. ఈ సర్వే పది రోజుల్లో పూర్తి చేయాలని, తర్వాత పది రోజుల్లోగా విద్యార్థులకు ప్రభుత్వం నుంచి, ఇతర దాతల నుంచి అవసరమైన ప్రయోజనం కల్పించేలా దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తన పరిస్థితిని బట్టి అవసరమైన సహాయం అందేలా ప్రత్యేకంగా వ్యక్తిగత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

అదేవిధంగా ఆధార్ కార్డు లేని ఆరేళ్లలోపు పిల్లలు కూడా ఆధార్ కార్డులు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా ఆధార్ కార్డులు పొందలేకపోతున్న వారిని గుర్తించి, ఈనెల 27వ తేదీన జనన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు అర్హులతో దరఖాస్తు చేయించే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే జనన ధృవీకరణ పత్రాలు కలిగి ఉన్నవారికి వెంటనే ఆధార్ కార్డులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. బడి వయసు కలిగిన పిల్లలు సుమారు 13వేల మంది ఇప్పటికీ బడి వెలుపల ఉన్నారని, వీరందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే నెల ఒకటి, రెండు, మూడవ తేదీలలో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ , ఫోక్సో చట్టం, లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె స్పష్టం చేశారు. వారికి ఏ విధమైన సహాయం కావాలన్నా 1098 నంబరుకు ఫోన్ చేసే విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ విధంగా వారి పుస్తకాలలో ప్రత్యేక స్టాంపు వేసేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల ప్రాంగణంలో బ్యానర్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఫిర్యాదుల పెట్టెను పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిఇఓ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సువర్ణ , డి సి పి ఓ దినేష్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మనాయక్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి , ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న , నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ, ఎంపీడీవోలు, సిడిపివోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంఈఓలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు హాజరయ్యారు.

# శవరాజకీయాలు మానవా.. జగన్ రెడ్డి

## - జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశంజిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ధ్వజం

## - మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 24**

వైసిపి శవ రాజకీయాలకు తెరలేపుతుందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పై జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ ధ్వజమెత్తారు. స్థానిక రవి ప్రియ మాల్ ఆవరణములో మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షేక్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన వైసిపి ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. అమరావతి మహిళా రైతుల పట్ల సాక్షి ఛానల్ లో వచ్చిన ప్రచారాలకు నిరసనగా పొదిలి జగన్ పర్యటనలో నిరసన కార్యక్రమాలు చేపడితే, మహిళలపై వైసీపీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేయటం హేయమైన చర్య అన్నారు. అలాగే ఎన్నికలకు ముందు పల్నాడు జిల్లాలో వై నాట్ 175 అన్న జగన్ మాటలను నమ్మి బెట్టింగులకు పాల్పడి ఓడిపోయి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడిన వ్యక్తిని, ఏడాది తర్వాత పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. అప్పటికి పోలీసులు పల్నాడు జిల్లాలో ఎటువంటి ర్యాలీలు నిర్వహించవద్దని, నేరుగా బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని సూచనలు చేసినప్పటికీ, విచక్షణ రహితంగా వైసిపి కార్యకర్తను గుద్దుకుంటూ జగన్ కాన్వాయ్ వెళ్లిందన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తిని పరామర్శించేందుకు వెళుతూ, అప్పుడే యాక్సిడెంట్ కు గురైన వ్యక్తిని పరామర్శించడం మర్చిపోయారు. మానవత్వం లేకుండా రోడ్డు పక్కకి లాగి వదిలేసారు అన్నారు. ఆ వ్యక్తి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. అలాగే ఆ కార్యక్రమంలో మరో కార్యకర్త గుండెపోటు వచ్చి మరణించారని, మరి ఆ వ్యక్తి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బెట్టింగులకు పాల్పలేవాడిని, మహిళలను కించపరిచే వారిని, గంజాయి బ్యాచ్ లను మాత్రమే జగన్ పరామర్శిస్తారా అని ఎద్దేవా చేశారు. జగన్ తీరు ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాదని పేర్కొన్నారు. రాష్ట్రం, మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ల ఆధ్వర్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం వరుసగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా కూటమి ప్రభుత్వందే అధికారం అన్నారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ గారు మాట్లాడుతూ మోదీ గారు, చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు, లోకేష్ గార్ల ఆధ్వర్యంలో కోటపై ప్రభుత్వం ఏడాది కాలంలో ఒక్క స్కామ్ లేకుండా, ఎటువంటి అవినీతికి పావు లేకుండా చక్కనైన పాలనను అందిస్తుంది అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కేంద్రం నుండి అత్యధిక నిధులు తెచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థను గణనీయంగా మార్పు చేశారన్నారు. యోగాంధ్ర కార్యక్రమం లో 5 లక్షల మంది పాల్గొని చంద్రబాబు నాయుడు గారు ప్రధాని మోడీకి కానుకగా ఇచ్చారన్నారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా కూటమి పెరుగుతుంది అధికారం అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల,రాయని రమేష్,జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల,జనసేన నాయకులు వాసవి కాసు పాల్గొన్నారు.

# పంచాయత్ రాజ్

### కమీషనర్ కృష్ణ తేజను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 24**

పంచాయత్ రాజ్ కమీషనర్ కృష్ణ తేజ ను తాడేపల్లి లోని ఆయన కార్యాలయంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , యర్రగొండపాలెంతెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎరిక్సన్ బాబు లతో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పలు సమస్యలను వివరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు . అంతకుముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేసిన “” సుపరిపాలన తొలి అడుగు “కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ,ఐటి ,విద్యాశాఖ మంత్రి నారా . లోకేష్ బాబును కూడా కలిసి గిద్దలూరు ప్రాంత సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిస్కారం చేయాలని కోరారు. అశోక్ రెడ్డి ఎప్పుడు అమరావతి వెళ్లినా గిద్దలూరు సమస్యలను వెంటపెట్టుకెళ్లి అక్కడ మంత్రులను, అధికారులని కలుస్తూ ఏదో విధంగా నిధులు రాబట్టి అభివృద్ధి పనులు చేపడుతుంటారు .

## గ్రంథాలయమునకు అట వస్తువులు బహుకరణ

### గ్రంథాలయఅభివృద్ధి కమిటి అధ్యక్షులు రామిరెడ్డి దాతృత్వం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్24**

గ్రంథాలయము నకు మంగళవారం నాడు విశ్రాంత ఉపాధ్యాయులు గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బి.రామిరెడ్డి తన సొంత నిధులతో బాల బాలికలు ఆడుకునేందుకు ఉపయోగపడేఅట వస్తువులు రింగ్ బాల్స్ , కోలాటం అడే కర్రలను గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి కి అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంధాలయ అభివృద్ధి కి దోహదపడాలని కోరారు. గ్రంధాలైన, ఆట వస్తులైన, ఛైర్స్ తదితరాలు ఏవైనా పరువాలేదన్నారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలను గ్రంధాలయాని కి వెళ్లి పుస్తక పఠనం చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. పుస్తక పఠనం వలన వారి మేధస్సు పెంపొందించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కారాదర్శి ఎస్ డి. ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సహాయ కార్యదర్శిగా దత్తాచారి

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 24**

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సహాయ కార్యదర్శిగా గిద్దలూరుకు చెందిన షరాబు దత్తాచారిని నియమిస్తూ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తెలిపారు. జిల్లా సంఘాన్ని అభివృద్ధికి , సంక్షేమం దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన దత్తాచారిని ఆదేశించారు. జిల్లా సంఘంలో స్థానం ఇచ్చిన అధ్యక్షుడు శ్రీనివాసరావు కు దత్తాచారి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కుందుర్తి సీతారామాంజనేయులు ప్రధాన కార్యదర్శి ఇది మూడి రవి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డోజు విశ్వనాధాచారి. వర్కింగ్ ప్రెసిడెంట్. రాచర్ల శేఖర్ కోశాధికారి లు పాల్గొన్నారు.



# 2025-26 సీజన్‌లో ప్రధానమంత్రి ఫసల్

### భీమా యోజన పథకం కు రైతులు స్వతహాగా పంట

### భీమాకు రైతు వాటా ప్రీమియం చెల్లించాలి -మండలవ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 24**

గిద్దలూరు మండలం లో కొమ్మునూరు, కొత్తకోట గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా వారే పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలన్నారు . ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో వరి, కంది, సజ్జ, నువ్వులు, మినుములు,పత్తి%రి% ఎండు మిరప మొదలైన పంటలు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయన్నారు .పంట భీమా కంది, సజ్జ, మినుములు, నువ్వులు,ఎండు మిరప, పత్తి పంటలు కి జులై 31 వరకు వరి పంట కి ఆగస్టు 15. వరకు గడువు తేదీ లని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని దగ్గర లోని మీ-సేవ, సి ఎస్ సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా కి నమోదు చేసుకోవచ్చున్నారు .ఈ పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకి ఎకరాకి రూ.860/-,కంది పంట కి ఎకరాకి రూ. 430/-, సజ్జ పంటకి ఎకరాకి రూ. 156/- మినుములు కి రూ.205/-, నువ్వులు కి రూ. 180/-,పత్తి పంటకి ఎకరాకి రూ.2100/- ఎండు మిరప కి ఎకరాకి రూ.4500/- ఎకరాకి కట్టి పంట భీమా కి నమోదు చేసుకోవాలన్నారు. భూసార పరీక్షల వలన కలిగే ఉపయోగాలు, పచ్చి రొట్టె పైరులు , వాటి ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొమ్మునూరు సర్పంచ్ రామసుబ్బారెడ్డి,కొత్తకోట ఉప సర్పంచ్ గజ్జా పెద్దయ్య,విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు సుస్మిత రెడ్డి , మస్తాన్ వలి, రైతులు పాల్గొన్నారు.

## జింకను కాపాడిన కొండపేట గ్రామస్తులు

### అటవి నుండి తప్పిపోయివచ్చిన మచ్చల జింక ముండ్ల పొదల్లో చిక్కుకుపోగా గమనించి అటవీశాఖ అధికారుల కు సమాచారం అందించిన గ్రామస్తులు





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 24**

గిద్దలూరు మున్సిపాలిటి లోని కాండపేట గ్రామానికి నలమల్ల అటవీ నుండి మచ్చల జింక తప్పిపోయి గ్రామసమీపంలో దట్టమైన ముండ్ల పొదల్లో చిక్కుకుపోయింది. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది. అయితే కొండపేట గ్రామస్తులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దాంతో గుండ్ల కమ్మ ఎఫ్ఆర్వో మధుప్రియాంక, డి ఆర్ ఓ వంశీకృష్ణ ల ఆధ్వర్యంలో రెస్క్యూ నిర్వహించి వలల సహాయం తో జింకను చాకచక్యంగా పట్టుకున్నారు. కానీ జింక గాయపడి ఉండటం గమనించిన అటవీశాఖ అధికారులు జింకను చికిత్స నిమిత్తం గిద్దలూరు పశువైద్యశాలకు తరలించారు. ఈసందర్భంగా అటవీశాఖ అధికారులు అటవీ నుండి వన్యప్రాణులు తప్పిపోయి గ్రామాల్లోకి వచ్చి సంచరిస్తుంటే వెంటనే అటవీశాఖ అధికారులు సమాచారం ఇవ్వాలని, వాటిపై ఎలాంటి దాడులు చేయరాదన్నారు. కాకుండా వాటిపై దాడులు చేస్తే వన్యప్రాణుల చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.

## పీఎం ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులుపంటల బీమా చేయించుకోవాలి

### గిద్దలూరు ఇన్ ఛార్జి ఏడిఏ బాలాజీ నాయక్



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 24**

బేస్తవారిపేట మండలంలోని నేకునాంబాదు, చింతలపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుందిరా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సంవత్సరానికి గాను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి, కంది, సజ్జ, ఎండుమిరప, మినుము,నువ్వులు పైర్లకు రైతులు తమ పొలాలలో వేసిన పంటలకు రైతులు పంటల బీమా చేసుకొనుటకు ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. వరి పైరుకు ఆగస్టు 31 వరకు మిగతా పైర్లకు జూలై 31 వరకు ఇన్సూరెన్స్ చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించారని తెలిపారు. కావున ప్రతి రైతు తప్పనిసరిగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటల బీమా చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, వ్యవసాయ విస్తరణ అధికారి నారా ఆది గణేష్, రైతు సేవ కేంద్ర సిబ్బంది ఎం సత్యనారాయణ మరియు ఆయా గ్రామాల రైతుల పాల్గొన్నారు.

## పదోన్నతుల అనంతరమే బదిలీలు చేయాలి

### గ్రామ సచివాలయ ఉద్యోగుల వినతి







**కొమరోలు, పెన్ పవర్ జూన్ 24 :**

గత ఆరు సంవత్సరాలుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న తమకు ముందుగా పదోన్నతులు కల్పించిన తరువాతనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరుతూ కొమరోలు మండలంలోని ఉద్యోగులు మంగళవారం అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ ఎంపీడీవో జె.సి.ఎస్. చెన్నారావు, డిప్యూటీ తహసీల్దార్ వెంకటయ్యల కు అందజేసిన వినతిలో ఉద్యోగులు పలు సమస్యలను వివరించారు. ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యం వల్ల రావలసిన అరియర్స్ చెల్లించలేదని, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తించకపోవడం వల్ల డిగ్రీ అర్హత కలిగిన వారు నష్టపోతున్నారని పేర్కొన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియలో సర్వీస్ కేటగిరీ స్పష్టత ఇవ్వాలని, ఒకే వ్యక్తికి పలు శాఖల పనులను అప్పగించడం వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నామని వాపోయారు. మాతృశాఖకు సంబంధించిన పనులకే పరిమితం చేయాలని, జీవో ఎంఎస్ 5ను సవరించి సొంత మండలాల్లో విధులు నిర్వహించే అవకాశమివ్వాలని కోరారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా ప్రత్యేకంగా తమ సమస్యలను చర్చించి, పరిష్కారం కోరుతూ వేరు గా అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థ లు హద్దులు దాటితే చర్యలు తప్పవు

### జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 24**

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు హద్దులు దాటి వ్యవహరిస్తే, చర్యలు తప్పవని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు మంగళవారం నాడు పొదిలి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో ఆయన సమావేశం జరిపారు ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయని చెప్పారు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నిబంధనల మేరకు మాత్రమే ఫీజులు వసూలు చేసుకోవాలని, అలాకాకుండా వారి ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తే, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులు ఏమైనా సమస్యలు తమ దృష్టికి తీసుకుని వస్తే, సంబంధిత ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు విద్యాపరంగా ఎటువంటి సమస్యలు ఎదురైనా, వాటిని విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రులు నిర్భయంగా తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించడం జరిగిందని ఆయన చెప్పారు అందువల్ల ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడవద్దని శ్రీనివాసరెడ్డి సూచించారు.

# కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణిగా శాంతి

**శ్రీ సత్యసాయి జిల్లా నుంచి బదిలీపై కొమరోలు పిహెచ్సికి వచ్చిన శాంతి. మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన నూతన వైద్యాధికారిని. ల్యాబ్ టెక్నీషియన్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన కళ్యాణి.**







**కొమరోలు పెన్ పవర్ జూన్ 24**

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిణిగా బదిలీపై వచ్చిన వీరి. శాంతి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు . కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిగా పనిచేస్తున్న చల్లగాలి చైతన్య దీపక్ ను బేస్తవారిపేట మండలం గలిజేరగుండ్లకు బదిలీ చేశారు. ఆ మేరకు ఏర్పడిన ఖాళీలో శ్రీ సత్య సాయి జిల్లా లోని వై. గుండుమల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న శాంతిని బదిలీపై కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిణిగా నియమించారు .ఆ మేరకు శాంతి మంగళవారం కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యాధికారి దేవరశెట్టి చంద్రశేఖర్ కు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. అనంతరం శాంతి కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చంద్రశేఖర్ ,ఫార్మసిస్ట్ ఎం రమేష్, రేడియో గ్రాఫర్ నాగరాజు, స్టాఫ్ నర్సులు హసీనా ,సుకన్య, ప్రభావతి, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి ,హెచ్ ఇ ఓ ఆవులయ్య, హెచ్ ఎస్( ఎఫ్ )సౌజన్య, ఏఎన్ఎంలు ఇస్మాఆర్నాల్డ్, ఖాదర్ బీ, పిహెచ్సి సిబ్బంది ఇస్మాయిల్, రాఘవి తదితర సిబ్బంది నూతన వైద్యాధికారిని శాంతికి స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు. కాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి ,రోగుల ఆరోగ్య పరిరక్షణకు వైద్యాధికారి చంద్రశేఖర్ సిబ్బంది సహకారంతో వంతుగా కృషి చేస్తానని శాంతి తెలిపారు .కాగా కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న కెజియాను కిష్టంశెట్టిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో కంభం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బదిలీపై వచ్చిన కళ్యాణి కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

## ముడివేముల,ఉమ్మడివరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 24**

త్రిపురాంతకం మండలంలోని ముడివేముల మరియు ఉమ్మడివరం గ్రామాలలో మంగళవారం నాడు మండల వ్యవసాయ అధికారి అయినటువంటి బి.సంగమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు కార్డును తప్పనిసరిగా చెప్పించుకోవాలని, దానికి యజమాని యొక్క ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్కు మరియు కౌలు దారుని యొక్క ఆధార్ కార్డు ను తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులు వద్దకు వచ్చి అప్లై చేసుకోవాలని మరియు ప్రధానమైన పంటలు వేసే ముందు తప్పనిసరిగా పచ్చి రొట్టె ఎరువులు వేసుకొని రసాయన ఎరువులు యొక్క వాడకాన్ని తగ్గించాలని, మట్టి పరీక్ష చేపించుకోవడం వలన భూమిలో ఉండే పోషక వివరాలను తెలుసుకో వచ్చని, తద్వారా పంటలను వేసుకొని అధిక దిగుబడి వచ్చే విధంగా రైతులు ఆలోచించాలని సూచించారు. అన్నదాత సుఖీభవ, పంటల భీమా యొక్క ఆవశ్యకతను ప్రాముఖ్యతను రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి లక్ష్మణ్ నాయక్, యోగి రెడ్డి, మంత్రు నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 24**

ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు కుమార్ అన్నారు . మంగళవారం మండలంలోని నలదలపూరు గ్రామంలోని కలవళ్ళ వెళ్లే రోడ్డులో సైడ్ కాల్వలో జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించి కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. వామపక్షాల ఒత్తిడితో 2006లో ఉపాధి హామీ చట్టం వచ్చిందని, ఈ చట్టం వచ్చిన తర్వాత కూలీల జీవన విధానంలో మార్పులు వచ్చాయని తెలిపారు. , రోజువారి రైతు పొలాల్లో పనికి కూడా కూలి రేట్లు పెరిగాయని పేర్కొన్నారు. కూలీలకు ఎంతో ఆసరాగా ఉన్న ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. సమ్మర్ అలవెన్స్ కోత విధించడం, పనిలో మెటీరియల్ పర్సంటేజ్ పెంచటం, రెండు పూటల పనిచేయాలని 2 మస్టర్ల విధానం అమలు చేయడం, కూలీలకు వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టీ. ఏ లను, ఫీల్డ్ అసిస్టెంట్లను శాశ్వత ప్రాతిపదికన రెగ్యులర్ చేయకుండా ఉండటం , ఉపాధి హామీ నిధులను పక్కదారి మళ్ళించడం వలన ఈ పథకం నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు బీరకాయల. నర్సింగరావు, దువ్వూరి సాల్మన్, బి శ్రీశైల, డి జయమ్మ, డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు

# పుట్ బాల్ క్రీడా సామాగ్రి పంపిణీ

### హోప్స్ సంస్థ కార్యదర్శి వెంకటేశ్వర్లు





**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 24**

హోప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్విస్ అకాడమి అభివృద్ధి సంస్థ స్విట్జర్లాండ్ వారి సహకారముతో 30 మంది బాలికలకు ఫుట్ బాల్ ఫర్ గర్ల్స్ చిల్డ్రన్స్ ప్రాజెక్ట్ ను గలిజేర గుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ విబిఆర్ కృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం పివీ పురం గ్రామ సర్పంచ్ ఇండెల వెంకట నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫుట్బాల్ నీ సాకర్ అని కూడా పిలుస్తారని గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థిని విద్యార్థులకుఫుట్ బాల్ సమగ్ర అభివృద్ధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 15 సంవత్సరముల లోబడిన విద్యార్థినీ విద్యార్థుల కు ఈ క్రీడ మంచిదన్నారు.హోప్స్ సంస్థ కార్యదర్శి కామునూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని విద్యార్థినిలు ఫుట్ బాల్ క్రీడను ఎంపిక చేయుట సంతోషకరమన్నారు.సంస్థ తరపున విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఆట వస్తువులు, దుస్తులు, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హోప్స్ ఉపాధ్యక్షులు, ఓ సిహెచ్ నరసింహులు మాట్లాడుతూ ఈ క్రీడ వలన శరీర నిర్మాణంలో సమతుల్యత పెంపొందిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమములో హైస్కూల్ మాజీ ప్రధానోపాధ్యాయులు వరధారెడ్డి కోచ్ అజయ,వార్డెన్ వి విజయ కుమారి,హోప్స్ సంస్థ కోశాధికారి ఓబయ్య,విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు .

# ఉద్యోగుల బదిలీల నిర్ణయం మార్చుకోవాలి

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 24**


మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ సిబ్బందిని పక్క మండలాలకు బదిలీ చేయాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని సచివాలయఉద్యోగులు మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 05 కి నిరసనతెలుపుతూ సిబ్బంది మాట్లాడారు. నెం 05 లో లోకల్ మండలంలో పోస్టింగ్ లేదు అని అంశాలను మార్పులు చేయవలెనని కోరారు. గత 6 సంవత్సరాలుగా వృద్ధాప్యం అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులు , భార్య పిల్లలు వారి స్కూల్స్ రీత్యా ఇక్కడే స్థిరపడి మా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నాం అని విన్నవించుకున్నారు. ఇప్పుడు పక్క మండలాలకు వెళ్లి ఉద్యోగం చేయాలి అంటే,అన్ని విధాలుగా కష్టం అవుతుందని,స్థానిక మండలం లో ఉండటంవల్ల పెన్షన్ పంపిణీ కొరకు ఉదయాన్నే 6 గంటలకు వెళ్లి పెన్షన్ ఇచ్చే వాళ్ళం అని, ఏవైనా సర్వే లు ఉన్నప్పుడు సర్వర్ పనిచేయనప్పుడు రాత్రులు 8 , 9 గంటల వరకు పని చేసేవాళ్ళం అని, రేపు మండలాలు మార్చటం వల్ల అన్నిటికి ఇబ్బంది అవుతుంది అని అన్నారు.లోకల్ మండలం లో ఏవైనా గ్రామాలు ఎంచుకోవాలి అంటే రాజకీయంగా పలుకుబడి ఉన్న వాళ్ళకి తప్ప సామాన్యులకు పనులు జరగటం లేదని.



పక్క మండలాల గ్రామ నాయకులను ఏ గ్రామ వాళ్ళని ఆడిగిన వాళ్ళకి సంబంధించిన వాళ్ళని తెచ్చుకుంటున్నాం అని ఎక్కడ ఖాళీ లేదు అని చెప్తున్నారని,అలా ఉంటే బయటి ఊరి నుండి నుండి వచ్చిన వాళ్ళు ఏ రాజకీయ బలం లేని వల్ల పరిస్థితి ఎంటి అని వాపోయారు.కావున బదిలీలలో రాజకీయ ప్రమేయం లేకుండా జిల్లా అధికార యంత్రాంగం ద్వారా పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలని,సొంత మండలాల లోనే ఉద్యోగం చేసుకొనే వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో అన్ని శాఖలకు సంబంధించిన సచివాలయ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

## ట్రిబుల్ ఐటీకి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

# విద్యార్థి విద్యార్థులు ఎంపిక



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 24**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్ద దోర్నాల నందు గత సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి దరఖాస్తు చేసుకొని ఉన్నారు. జూన్ 23వ తేదీన సాయంత్రం విడుదల చేసినటువంటి ట్రిబుల్ ఐటీ సెలక్షన్ లిస్టులో ఆరుగురు విద్యార్థి, విద్యార్థులు ఈ పాఠశాల నుండి "ట్రిపుల్ ఐటీ కి" ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పల్లికోన శ్యాం ప్రసన్నతాంజలి మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ట్రిబుల్ ఐటీ సాధించినటువంటి విద్యార్థి ,విద్యార్థుల షేక్ బషీర్, షేక్ మహమ్మద్ మాజ్, షేక్ చాందిని, షేక్ అస్మత్, ఎం.వి. దిలీప్ కుమార్, షేక్ బాజీ వలి ఈ ఆరుగురు బాల బాలికలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ప్రసన్నతాంజలి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఎస్. ప్రసన్న తాంజలి మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ ఎస్. అనసూయ దేవి, షేక్ .రహమత్, డి. పోలయ్య, జి విజయ మాణిక్యం, వి నాగమూర్తి, కే కిరణ్ కుమార్,ఎం. మీటే నాయక్, టి. వెంకట శివ, కె.శిరీష రాణి, పి .రామా నాయక్, కే.ఆవులయ్య, ఎం మహాదేవి , ప్రసాద్ ,అనిత మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ అభినందనల తెలిపారు.

## రైతులకు పచ్చి రొట్టె ఎరువులపై అవగాహన ఏవో షేక్. మహమ్మద్



**పెన్ పవర్, కంభం జూన్ 24**

కంభం మండలంలోని పెద్ద నల్లకాలువ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి .మహమ్మద్ మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువు ఉపయోగాలు గురించి, వివిధ పంటలలో విత్తన శుద్ధి గురించి , డ్రోన్స్ 80% రాయితీ తో ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు. బత్తాయి,మామిడి జామ టిష్యూ కల్చర్ అరటి పండ్ల తోటలకి 40% రాయితీ మరియు హైబ్రిడ్ కూరగాయల సాగు కి 50% మరియు శాశ్వత కూరగాయల పందిరి లకు 50% రాయితీ పై మరియు వ్యక్తిగత నీటి కుంటలకి 50%రాయితీ పై పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు . ఈ కార్యక్రమానికి గ్రామ వ్యవసాయ సహాయకులు,పశుసంవర్ధక శాఖ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డిని సత్కరించిన కరిముల్లా



**పొదిలి, పెన్ పవర్, జూన్ 24**

జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డిని మంగళవారం నాడు హబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ ఘనంగా సత్కరించారు పొదిలి మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ శ్రీనివాసరెడ్డి పదోన్నతి పై జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్ పొదిలిలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శ్రీనివాసరెడ్డిని శాలువతో సత్కరించి, పూల బొకే అందజేసే తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరీముల్లా బేగ్ తో పాటు ప్రభుత్వ న్యాయవాది షేక్ షబ్బీర్, ఎస్ గౌస్, రబ్బాని, రబ్బానీ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సానికొమ్ము శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 24**

పొదిలి నగర పంచాయతీ విభాగపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని మంగళవారం నాడు పలువురు వైకాపా నాయకులు పొదిలిలోని శ్రీనివాసరెడ్డి ని ఆయన స్వగృహంలో కలసి ఘనంగా సత్కరించారు సానికొమ్ము శ్రీనివాసరెడ్డిని సత్కరించిన వారిలో కంభం మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కె.వి.రమణారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## పొదిలిలో జగన్ పర్యటన కేసులో ఇరువురి అరెస్టు

**పొదిలి, పెన్ పవర్, జూన్ 24**

పొదిలిలో ఇటీవల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జరిపిన పర్యటన సందర్భంగా జరిగిన దాడికి సంబంధించిన కేసులో ఇరువురిని అరెస్టు చేశామని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన చెప్పారు ఈ కేసులో నిందితులు ఎస్ ఇస్సాకు, వి రాజేష్ లను సోమ వారం నాడు అరెస్టు చేశామని ఎస్సై వేమన చెప్పారు అరెస్టు చేసిన నిందితులు ఇరువురు వెలిగండ్ల మండలంలోని బొంతల గుంట్ల గ్రామానికి చెందినవారుగా గుర్తించడం జరిగిందని ఎస్సై వేమన చెప్పారు అరెస్టు చేసిన నిందితులు ఇరువురిని స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నామని ఆయన చెప్పారు.



# ఆకతాయిలూ... చట్టాన్ని ఉల్లంఘిస్తే ఖబడ్దార్

## - ఒంగోలు డి.ఎస్.పి హెచ్చరిక





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 24**

ఈవ్ టీజింగ్ కు పాల్పడిన, అధిక శబ్దంతో మాడిఫైడ్ సైలెన్సర్లు ఏర్పాటుచేసుకొని వాహనాలు నడిపిన ఆకతాయిలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ఈవ్ టీజింగ్ కి అడ్డుకట్ట వేసే ఉద్దేశ్యంతో సోమవారం రాత్రి ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఒంగోలు టౌన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, కాలేజీలు, పాఠశాలల వద్ద పోలీసు బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఈవ్ టీజింగ్ పాల్గొన్న 40 మంది యువకులను గుర్తించి, ఒంగోలు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు డిఎస్పీ మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈవ్ టీజింగ్ వ్యక్తిగత మనోస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంటాయని, ఇటువంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అలాగే రాత్రి సమయంలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, అధిక శబ్దంతో మాడిఫైడ్ సైలెన్సర్లు వాడుతూ బైక్ రేసులు నిర్వహించే ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం రాత్రి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 20 వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 12 వాహనాలు డ్రంకెన్ డ్రైవింగ్, మిగిలిన 8 ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ కేసులలో సీజ్ చేయబడ్డాయని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో , ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, ఒంగోలు 1 టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు 2 టౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్సైలు సాంబ శివరావు, ఫణిభూషణ్, ఫిరోజ్, పున్నారావు, అజయ్, నాగమల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 24**

మంగళవారం ఉదయం తెల్లవారుజామున పోకూరు గ్రామంలో బ్రిడ్జి దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది . ఈ ఘటనలో స్వర్ణ చిన్నయ్య (44) మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన రైతు స్వర్ణ చిన్నయ్య (44) ట్రాక్టర్లు లో పొగాకు చెక్కులను తీసుకొని కందుకూరు టొబాకో బోర్డుకు వెళ్తున్నారు. అదే క్రమంలో వలేటివారిపాలెం వైపు నుండి కందుకూరుకు వైపుకు వస్తున్న లారీని, విజయవాడ వెళుతున్న కారు పోకూరు చెరువు సమీపంలోకి వచ్చే సరికి ముందు వెళుతున్న చెక్కుల ట్రాక్టర్ ను క్రాస్ చేస్తున్న మయంలో కారు ట్రాక్టరును ఢీ కొట్టింది . దీంతో ట్రాక్టర్ ఇంజిన్ తిరగబడి స్వర్ణ చిన్నయ్య అక్కడకక్కడే మృతి చెందారు. కారు బెలూన్ లు ఓపెన్ కావడంతో కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలు కావడంతో కందుకూరు వైద్యశాలకు తరలించారు.

# పోట్లూరు నూతన హైస్కూలుకు కుర్చీలు బహుకరణ




**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 24**

మండలంలోని పోట్లూరు నూతన ఉన్నత పాఠశాలకు శ్రీ రాజమాతా దేవి బాలవిద్యాలయం కరస్పాండెంట్ ప్రసాద్ ఉపాధ్యాయుల అవసరార్థం పది కుర్చీలను మంగళవారం పోట్లూరు హైస్కూల్ లో అందజేశారు. ఈ సందర్భంగా దాత ప్రసాద్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి , పాఠశాల ఉపాధ్యాయులు మరియు పొట్లూరు గ్రామస్తులు, నాయకులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేసిన గ్రామ సచివాలయ ఉద్యోగులు



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 24**

చంద్రశేఖరపురం మండలంలోని గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులకు బదిలీలు రేషనలైజేషన్ కోసం విడుదల చేసిన జీవో నెంబర్ 5ను రద్దు చేయాలని ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్యకు గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల ఐక్యవేదిక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఐక్యవేదిక ఉద్యోగులు మాట్లాడుతూ ఇప్పటికే ఆరు సంవత్సరాలు పూర్తయిన గ్రామ సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చిన తర్వాతనే బదిలీలు చేపట్టాలని, కొన్ని శాఖల ఉద్యోగులకు ఇప్పటికీ సరియైన ప్రమోషన్ చానల్ లేకపోవడం ఈ నేపథ్యంలో తక్షణమే ఆయా శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ మార్గాలు ఏర్పాటు చేయాలని, రేషనలైజేషన్ ప్రక్రియలో ఉద్యోగులను ఎలా వినియోగించబోతున్నారన్న అంశంపై సృష్టత వచ్చిన తర్వాతే బదిలీలు చేపట్టాలని, జీవో ఎంఎస్ నెంబర్ 5 ను సవరించి సచివాలయ ఉద్యోగులకు తమ సొంత మండలాల్లోనే పనిచేసే అవకాశం కల్పించాలని, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఏ కేటగిరి కి చెందినవారో సృష్టత ఇవ్వాలని, ప్రతి రెండు సంవత్సరాలకు రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఒకే సమయంలో రెండు మూడు శాఖలకు బాధ్యతలు ఇవ్వడం వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రతి శాఖకు ఒకరే బాధ్యత వహించేటట్లు చూడాలని, డిగ్రీ అర్హతతో ఉద్యోగాలు పొందిన మాకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వెంటనే అమలు చేయాలని, అంతర్ జిల్లాల బదిలీలు కేవలం ఇద్దరూ ఉద్యోగులు అయి ఉంటేనే బదిలీలకు అర్హులుగా ప్రభుత్వం సవరణ చేయాలని వినతి పత్రంలో కోరారు వినతి పత్రం అందజేసిన వారిలో షేక్ ఖాదర్ బాషా, షేక్ పర్వీన్ బేగం, టి యశోదమ్మ, జి రామశారద, షేక్ పరవీన్ బేగం, ఏ శైలజ, జి వి నారాయణ, బి శివన్నారాయణ తదితరులు ఉన్నారు.

# దర్శిగుంటపేటలో చెత్త సంపద కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### ఐవిఆర్ఎస్ కాల్స్ పై పురోగతి సాధించాలి

### జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 24**

చంద్రశేఖరపురం మండలంలోని దర్శిగుంటపేటలో ఏర్పాటుచేసిన చెత్త సంపద కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి( డిపిఓ) గొట్టిపాటి వెంకట నాయుడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ కాల్స్ పై దర్శిగుంటపేట పంచాయతీ పురోగతి 19 శాతం కన్నా తక్కువగా నమోదు కావడంతో పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడుతూ వ్యర్థ నిర్వహణ పట్ల అవగాహన కల్పించారు తదుపరి పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో అన్ని ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించేందుకు భాగంగా స్వర్ణ పంచాయతీ పోర్టల్ పై పంచాయతీ కార్యదర్శులు దృష్టి చారించాలని, చలాన్ నమోదు, ఐవీఆర్ఎస్ కాల్స్ మరియు ఇంటి పన్ను వసూళ్ల పురోగతి మరియు కంప్యూటీకరణ చేయుట మొదలైన అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో ప్రస్తుత పరిస్థితి, కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి చేపట్టాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని తెలిపారు నిర్లక్ష్యంగా పనిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖరపురం ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య , ఈవోపిఆర్డి ఎం. రమణయ్య పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన మండల సర్వేయర్‌కు సన్మానం

### కొమరోలు మండల సర్వే చేస్తూ ఎర్రగొండపాలెంకు బదిలీపై వెళ్లిన సిలార్ ఖాన్



**కొమరోలు పెన్ పవర్ జూన్ 24**

కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ గా పనిచేస్తూ ఎర్రగొండపాలెం కు బదిలీపై వెళ్లిన పఠాన్ సిలార్ ఖాన్ కు మంగళవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో సన్మానం జరిగింది. సిలార్ ఖాన్ గత ఎనిమిది మాసాలుగా కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ గా పనిచేస్తూ ,ఇటీవల ఎర్రగొండపాలెంకు బదిలీపై వెళ్లారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సిలార్ ఖాన్ ను శాలువా పూలమాలతో సన్మానించారు .ఆ సందర్భంగా సిలార్ఖాన్ అందించిన సేవలను కొనియాడారు .ఆ కార్యక్రమంలో ఇన్చార్జి మండల సర్వేయర్ జమాల్ ,జూనియర్ అసిస్టెంట్లు డి పెద్ద దేవనాయక్, రంగనాయకులు, శ్రీవిద్య, కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజ్యలక్ష్మి, పలువురు వీఆర్వోలు పాండు, రమణారావు, ఇక్బాల్, హనీషా, సర్వేయర్ సోమశేఖర్ తో పాటు పలువురు విఆర్వోలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### అర్హత సాధించిన మహిళలకు ప్రభుత్వ పథకాలు వర్తింపు. ఉచితంగా కుట్టు మిషన్ పంపిణీ.

### కొమరోలు లోని ప్రభుత్వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని

### ఆకస్మిసందర్శించిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు.

**కొమరోలు పెన్ పవర్ జూన్ 24**



రాష్ట్ర ప్రభుత్వం యువతులు, మహిళల అభ్యున్నతికి ఏర్పాటు చేసి అమలు చేస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముప్పురి వెంకటేశ్వరరావు కోరారు. కొమరోలు లో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ముప్పురి వెంకటేశ్వరరావు మంగళ వారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించి హాజరు పట్టిని ,హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మహిళలను యువతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని అన్నారు. అందులో భాగంగా మహిళలు యువతుల ఆర్థిక స్వావలంబన కొరకు ఉచితంగా కుట్టుమిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇస్తున్నారని అన్నారు. అందువల్ల పేరు నమోదు చేసుకున్న మహిళ యువతులందరు తప్పనిసరిగా శిక్షణ కేంద్రానికి వచ్చి శిక్షణ పొందాలన్నారు .ప్రతి శిక్షకురాలు కనీసం 32 రకాల దుస్తులను కుట్టే విధంగా శిక్షణ పొందవలసి ఉన్నదని అన్నారు. 75% హాజరు ఉన్నవారికి వచ్చేనెల 31వ తేదీన పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. సదరు పరీక్షల్లో ఉత్తీర్ణులైన శిక్షకులకు సర్టిఫికెట్ తో పాటు ఉచితంగా కుట్టు మిషన్ ను అందజేస్తారని తెలిపారు .ప్రభుత్వం అందజేసే సర్టిఫికెట్ ఆధారంగా మహిళలు బ్యాంకుల ద్వారా ప్రభుత్వ సబ్సిడీ రుణాలను పొందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వరు అనే ప్రచారాన్ని నమ్మవద్దని ,ప్రభుత్వ నియమ నిబంధన లోబడి తప్పనిసరిగా కుట్టు మిషన్లు అందజేస్తామని ఆయన తెలిపారు. ఎంపీడీవో తో పాటు మండల శాఖ అధికారులు తరచుగా ప్రభుత్వ ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను సందర్శించి శిక్షకుల హాజరు శాతాన్ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు కుట్టుమిషన్ కేంద్రాన్ని సందర్శించిన సమయానికి 42 మంది మహిళలు యువతులు శిక్షణ పొందుతూ కనిపించారు. ఉదయం 36 మంది హాజరయ్యారని ,ఉదయం సాయంత్రం రెండు బ్యాచ్లుగా శిక్షణ ఇస్తున్నామని శిక్షణ కేంద్ర ఇంచార్జ్ శిరీష ,శిక్షకురాలు లక్ష్మీ దేవి తెలిపారు. శిక్షకులు హాజరు శాతాన్ని ఇంకా పెంచాలని ,నూరు శాతం మహిళలు యువతులు హాజరయ్యే విధంగా కృషి చేయాలని వెంకటేశ్వరరావు సూచించారు .ఆ కార్యక్రమంలో కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో జె. సి హెచ్ చెన్నారావు ,కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 24**

మండల ప్రజలు ఆధార్ స్పెషల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నరేంద్ర దేవ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న పోకూరు గ్రామ సచివాలయంలో, 26న వలేటివారిపాలెం, కలవళ్ళ గ్రామ సచివాలయంలో ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు కొత్త ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలని, 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల వారు బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జూన్ జీతాలు సమర్పించే తేదీ 30 వరకు తొలగించాలి

### ఏపీటీఎఫ్ మండల శాఖ

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 24**

ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు జరిగి అందరూ పలు రకాల స్కూళ్లు మారి ఉన్నారని,ప్రధానోపాధ్యాయులు కూడా పాఠశాలలు మారి ఉన్నారని వారి డిడిఓ మార్పు ఇంకా పూర్తి స్థాయిలో ట్రెజరీలో అప్డేట్ కాకపోవడం వల్ల జీతాలు ఇబ్బంది లేకుండా జీతాలు సమర్పించే గడువు ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జేఎస్ ఆనందబాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ప్రభుత్వాన్ని కోరారు. హై స్కూల్ డిడిఓ లు గా పూర్తి స్థాయిలో ప్రధానోపాధ్యాయుల పేర్లు అప్డేట్ కాలేదని , కొంత మంది డిడిఓ లు గా వచ్చినా సి యఫ్ యం యస్ లో పూర్తి ట్రైల్స్ కనిపించడం లేదని ఈ పరిస్థితుల్లో జీతాలు సమర్పించే తేదీ 30 వరకు పొడిగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు ఉపయోగించాలి

## మండల వ్యవసాయాధికారి పి మధుబాబు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 24**

వ్యవసాయ శాఖ నందు రైతులకు 50 శాతం రాయితీపైన పచ్చి రొట్ట విత్తనాలైనటువంటి జనము జీలుగ, పిల్లి పెసర విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని కంభంపాడు మరియు పెదరాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయం వలన రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవచ్చు అని, రసాయన ఎరువులు వాడకాని తగ్గించి సేంద్రియ ఎరువులు ఉపయోగించాలని, భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు ఉపయోగించాలని, కౌలు రైతు కార్డుల వలన ప్రయోజనాల గురించి,పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేయడం వలన ఉపయోగాలను గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు వేసి పూతకు వచ్చిన వెంటనే భూమిలో కలియ దున్నిట్లయితే నేలలో సేంద్రియ కర్బన శాతం పెరగడంతో పాటు మొక్కలకు ఉపయోగపడే అనేక రకాల సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది జీవ రసాయనిక చర్యలు మెరుగుపడడం జరుగుతుందని, నేల గుల్లగా మారి నీటిని నిల్వ చేసుకునేటటువంటి సామర్థ్యం పెరిగి, నేల సారవంతం అవడంతో పాటు నేల యొక్క ఉత్పాదక శక్తి పెరుగుతుందని, నేలలో అందుబాటులో లేనటువంటి చాలా రకాల పోషకాలు అందుబాటులోకి వస్తాయని, ఎరువులు వేసినప్పుడు నేలలోని సూక్ష్మజీవుల చర్యల వలన పోషకాలు లభ్యత పెరుగుతుందని, చౌడు ఉన్నటువంటి పొలాలలో జీలుగు విత్తనాలు వేసుకున్నట్లయితే చౌడు విరుగుతుందని,.పచ్చి రొట్ట విత్తనాలు కావలసినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి డి క్రిష్ యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.రవిరాజశేఖర్, ఎం. వెంకటరెడ్డి, ఐ.అఖిల్ బాబు మరియు ఏపీసియన్ యఫ్ మండల ఇంచార్జి షేక్ ఖాసీం, ఐసిఆర్పి కె. రాజశేఖర్ మరియు ఆయా గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

# మండల వైసిపి అధ్యక్షులుగా పోరెడ్డి చెంచిరెడ్డి



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 24**

మార్కాపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పోరెడ్డి చెంచిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి.ఈ సందర్భంగా చెంచి రెడ్డి మాట్లాడుతూ తనను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన నియోజక వర్గ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొని వస్తానని మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి అన్నారు. మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు చెంచి రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు.

# పొదిలిలో జగన్ పర్యటన కేసులో ఇరువురి అరెస్టు




**పొదిలి, పెన్ పవర్, జూన్ 24**

పొదిలిలో ఇటీవల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జరిపిన పర్యటన సందర్భంగా జరిగిన దాడికి సంబంధించిన కేసులో ఇరువురిని అరెస్టు చేశామని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన చెప్పారు ఈ కేసులో నిందితులు ఎస్ ఇస్సాకు, వి రాజేష్ లను సోమ వారం నాడు అరెస్టు చేశామని ఎస్సై వేమన చెప్పారు అరెస్టు చేసిన నిందితులు ఇరువురు వెలిగండ్ల మండలంలోని బొంతల గుంట్ల గ్రామానికి చెందినవారుగా గుర్తించడం జరిగిందని ఎస్సై వేమన చెప్పారు అరెస్టు చేసిన నిందితులు ఇరువురిని స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నామని ఆయన చెప్పారు.

# పెద్ద రాజుపాలెం పాఠశాల విద్యార్థిని బత్తిని యశస్వి త్రిబుల్ ఐటీకి ఎంపిక

## అభినందించిన పాఠశాల సిబ్బంది

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 24**

స్థానిక మండలంలోని పెద్ద రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బత్తిని యశస్వి పదవ తరగతి పరీక్షలలో 581 మార్కులు సాధించి త్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని అంకితభావంతో చదువుకున్న తీరు, తల్లిదండ్రుల ప్రోత్సాహం పాఠశాల ఉపాధ్యాయుల మార్గ నిర్దేశన ఫలంగా మంచి ఫలితాన్ని సాధించగలిగిందని అభిప్రాయపడ్డారు త్రిబుల్ ఐటీ కి ఎంపికైనటువంటి యశస్వి కి పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు జె నిర్మల రూ 5,000 లు, విశ్రాంత వీఆర్వో అట్లూరి రామకృష్ణంరాజు రూ 2,000 లు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థిని ప్రోత్సాహిస్తూ శాలువాతో సత్కరించి అభినందించారు.



# ఫైలేరియా (బోదకాలు) వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ

**ఇన్ఫెక్షన్ సోకకుండా ప్రతిరోజు డ్రెస్సింగ్ చేసుకోవాలి.**

**వైద్య అధికారుల సూచన సలహాల మేరకు మందులు వినియోగిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**

**ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు సూచన సలహాలు ఇచ్చిన వైద్యాధికారి చంద్రశేఖర్.**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 24**

ఫైలేరియా (బోదకాలు) వ్యాధితో బాధపడుతున్న ఇరువురు వ్యాదిగ్ర స్తులకు మంగళవారం కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి చంద్రశేఖర్ కిట్లు పంపిణీ చేశారు. హెచ్ ఈ ఓ అవులయ్య, హెచ్ ఎస్( ఎఫ్) సౌజన్య ,ఏఎన్ఎంలు ఆర్నాల్డ్, ఖాదర్ బి లు బోధకాలు వ్యాధితో బాధపడుతున్న ఇరువురు మహిళలను వైద్యాధికారి చంద్రశేఖర్ కు పరిచయం చేశారు. ఆ సందర్భంగా ఆయన రోగులను పరీక్షించి సూచనలు సలహాలు ఇచ్చారు. బోదకాలు వ్యాధిగ్రస్తులు బోదకాలుకు ఇన్ఫెక్షన్స్ లో కాకుండా ప్రతిరోజు డ్రెస్సింగ్ చేసుకోవాలని ఆయన కోరారు. అందుకు అవసరమైన సామాగ్రిని తాము సరఫరా చేస్తున్నామని సామాగ్రిని బోదకాలు వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ సందర్భంగా బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఒక పెద్ద సైజు టబ్బు, డెటాయిల్ సొల్యూషన్, డేటాయిల్ సబ్బు , ఆయింట్మెంట్, ఒక టవల్, లతో కూడిన కిట్లను వైద్యాధికారి చంద్రశేఖర్ పంపిణీ చేశారు .ఆ సందర్భంగా హెచ్ ఈ ఓ అవులయ్య మాట్లాడుతూ కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో రెడ్డి చర్లలో ఇద్దరిని, కొమరోలు ఇద్దరినీ ఫైలేరియా వ్యాధిగ్రస్తులుగా గుర్తించామని, వారికి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లుగా తెలిపారు. ఆ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ ఆవులయ్య ,హెచ్ ఎస్ ఎఫ్ సౌజన్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఫార్మసిస్ట్ మరియాల రమేష్ ,స్టాఫ్ నర్సులు హసీనా, సుకన్య, ప్రభావతి, రేడియో గ్రాఫర్ నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి ,ఏఎన్ఎంలు ఇస్కా ఆర్నాల్డ్, ఖాదర్ బి ,పీహెచ్సీ సిబ్బంది రాఘవి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి



**కొమరోలు పెన్ పవర్ జూన్ 24**


పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని కొమరోలు ఎస్సై జే నాగరాజు కోరారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కొమరోలు లోని మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో మంగళవారం మంచి ప్రవర్తన ,చెడు ప్రవర్తన అనే అంశంపై ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ పాఠశాల ల్లో చదువుతున్న బాలికలు బాలుర నుంచి ఎలాంటి మానసిక ,శారీరక ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తూనే వారి క్రమశిక్షణ, ప్రవర్తన తదితర వాటిని నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. బాలురు బాలికల పట్ల ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నట్టుగా గుర్తించగానే వెంటనే సదురు బాలురను పిలిచి సున్నితంగా మందలించి వారిలో సత్ప్రవర్తన కలిగే విధంగా తీర్చిదిద్దారన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో వారిలో సత్ప్రవర్తన క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని గుర్తించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా బాలికలతో వ్యవహరించే తీరు సక్రమంగా ఉండాలన్నారు. వారిని శారీరకంగా మానసికంగా ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించవద్దని ఆయన కోరారు .అంతేకాక గ్రామాలలో బాలికలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారి గురించి సమాచారం తెలుసుకొని తమకు తెలియజేయాలన్నారు. తరచుగా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పాఠశాలల్లో వారి చిన్నారుల చదువు క్రమశిక్షణ ప్రవర్తన గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ, అలాగే ఇళ్ల దగ్గర విద్యార్థుల ప్రవర్తన గురించి తల్లిదండ్రుల నుంచి తెలుసుకోవాలని కోరారు. మహిళా పోలీసులు తరచుగా పాఠశాలలకు వచ్చి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉంటారని అందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా మహిళా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన డాక్టర్ వేణుగోపాల్ రెడ్డికి ఘన సన్మానం



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 24**

బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ కడప వేణుగోపాల్ రెడ్డి బదిలీపై రాజుపాలెం వెళుతున్న మోక్షగుండం ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ వేగినాటి హోసూర రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి రోగులకు చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈయన వైద్య కోసం బేస్తవారిపేట మండలానికి చెందిన రోగులే కాకుండా కొమరోలు గిద్దలూరు కంభం మండలాలు చెందిన పలు గ్రామాల వారు మోక్షగుండం వైద్యశాలకు వచ్చేవారని మోక్షగుండం వైద్యశాల అభివృద్ధికి మండల పరిషత్ నిధులనుండి అవసరమైన నిధులు కేటాయించేదానికి సిద్ధంగా ఉన్నామని ముసరా రెడ్డి తెలిపారు. బేస్తవారిపేట వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మోక్షగుండం వైద్యశాలకు వచ్చిన తర్వాత ఆరోగ్య కేంద్రానికి రోగులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. వైద్యశాల డాక్టర్ వికాస్ మాట్లాడుతూ డాక్టర్ కడప వేణుగోపాల్ రెడ్డి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరంగా ఉందన్నారు. సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ రెడ్డికి పూలమాలలు శాలువాలతో ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ నుండి బదిలీపై వెళ్లడం నాకు కూడా చాలా బాధాకరంగా ఉందని తప్పని పరిస్థితులలో వెళ్ళవలసి వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో మోక్షగుండం వైద్యాధికారినీ రజిత భాను. రాజుపాలెం వైద్యాధికారి మీర్జా. యు డి సి గణేష్ ఎం పి హెచ్ ఎ ఫిమేల్ సావిత్రి హెచ్ ఇఓ నాగేశ్వరరావు రహమతుల్లా రాధాకృష్ణ ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 24**

ఆటోలలో గాని ఇతర వాహనాల్లో గాని నిబంధనలు అతిక్రమించిన, పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ అన్నారు. కనిగిరి ప్రాంతంలో మంగళవారం కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం నేతృత్వంలో ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. రహదారులపైన తరచు వాహన తనిఖీలు జరుగుతాయని, ప్రయాణ సమయాలలో వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. హెల్మెట్ ధరించని వారికి, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వారికి ప్రమాదలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, ఎపిఎస్ఆర్టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 24**

ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు మంగళవారం నాడు మండలంలోని మల్లవరం మరియు అక్కచెరువు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతులతో వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి సమావేశం జరిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు అదేవిధంగా రైతులు పాటించవలసిన సస్యరక్షణ పద్ధతుల గురించి కూడా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలను తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్డులు పొందడం వల్ల కౌలు రైతుల కు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందే అవకాశం ఉంటుందన్నారు మండల శాఖ అధికారి డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ పశు బీమా పథకం గురించి వివరించారు అలాగే పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మౌలాలి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండవ ఇంట హైపర్ ఆది







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 24**

ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ ఇంటికి బుల్లితెర సూపర్ స్టార్ ప్రకాశం జిల్లా వాసి హైపర్ ఆది మంగళవారం విచ్చేశారు. ఇటీవల మురళీకృష్ణ వారి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ఆహ్వానించిన పనుల వత్తిడితో రాలేకపోయానని, ఒంగోలు విచ్చేసిన సందర్భంగా వారి నూతన గృహాన్ని సందర్శించినట్లు ఆది తెలిపారు. మండల మురళీకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం ఆదర్శనీయమని ఆది అన్నారు. విద్యా సంస్థల చైర్మన్ నిడమానూరు నాగేశ్వరావు, మండవ మురళీకృష్ణ నూతన గృహానికి విచ్చేసి మురళీకృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ దంపతులు వారి కుమారుడు సాయి సుందర్ అతిథులకు పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. అతిథులను ఘనంగా సత్కరించి ఆత్మీయ ఆతిథ్యాన్ని అందించారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**కందుకూరు పెన్ పవర్, జూన్ 24**

మండల విద్యాశాఖ అధికారులు బి. అజయ్ బాబు, కే సుబ్బారెడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మదన గోపాలపురం నందు వై కాంట్ సంస్థ వాళ్లు 400 నోట్స్ లు ఆఫీస్ కు రెండు ఎస్ టైప్ కుర్చీలు పాఠశాలకు బహుమతిగా అందజేశారు. గ్రామస్తులు సహకారంతో నాలుగు వేల రూపాయలు అయ్యే కుర్చీలను గ్రామస్తులు పాఠశాలకు సమకూర్చారు. ఈ సందర్భంగా అజయ్ బాబు, సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. దాత బాల భాస్కర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మదన గోపాలపురం ప్రధానోపాధ్యాయులు నర్రా రామయ్య, సహోపాధ్యాయుడైనటువంటి శంకరయ్య, మాచవరం కాంప్లెక్స్ చైర్మన్ శ్రీను, అబ్దుల్లా, మోహన్ , బాబ్జి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన పద్మజ



**కందుకూరు పెన్ పవర్, జూన్ 24**

ఒంగోలు లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా పనిచేయుచు సాధారణ బదిలీల్లో భాగంగా డాక్టర్ పి.పద్మజ డిప్యూటీ డిఎంహెచ్ ఓ గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కందుకూరు పట్టణంలోని వడ్డీ పాలెం పట్టణ ఆరోగ్య కేంద్రమును సంతోష్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి వైద్యాధికారులతో సిబ్బందితో అన్ని జాతీయ కార్యక్రమాలపై నూరు శాతం లక్ష్యాలు సాధించవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భ్యులగ్రేస్,డాక్టర్ స్టెల్లా కారుణ్య,జి. శ్రీనివాసులు, షేక్ అబ్దుల్ రహీమ్, సీనియర్ అసిస్టెంట్,ఐ. పద్మావతి, లత పాల్గోన్నారు.

# కస్తూర్బా విద్యార్థినీలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించిన ఎస్ఐ వెంకటేశ్వర నాయక్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 24**

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు మంగళవారం ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ ప్రత్యేక సమావేశం నిర్వహించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ మహిళల సంరక్షణ, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు సైబర్ నేరాలు, బాలికలపై లైంగిక వేధింపులు, బాలికల భద్రత అంశాల గురించి తెలియపరిచారు ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఎలా స్పందించాలి తల్లిదండ్రులకు గురువులకు పోలీసులకు ఎలా సమాచారం ఇవ్వాలో తెలియపరిచారు మానసికంగా ధైర్యంగా ఉండాలని ఎలాంటి అనుమానస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు మీకు ఏ సమస్య వచ్చిన మమ్మల్ని సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, పాఠశాల అధ్యాపకులు, స్థానిక పోలీసులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు ఉపయోగించాలి.

## మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్

**పామూరు, పెన్ పవర్, జూన్24**

వ్యవసాయ శాఖ నందు రైతులకు 50 శాతం రాయితీపైన పచ్చి రొట్ట విత్తనాలైనటువంటి జనము జీలుగ, పిల్లి పెసర విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ తెలిపారు. మండలలోని కంబాలదిన్నె గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ మాట్లాడుతూ సాయిల్ హైలో కార్డు స్కీం ద్వారా 1058 మాధ్యమనములు వలన సేకరించి ప్రయోగశాలకు పంపించడం జరిగినది. సాయిల్ హైట్ కార్డు వచ్చిన వెంటనే రైతులకు అందిస్తానని తెలియజేశారు. అన్నదాత సుఖీభవ కింద రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రతి రైతుకు 7000 రూపాయలు నగదును ఈ నెలలో జమ చేయడం జరుగుతుందని అనంతరం 50% సబ్సిడీపై కంబాల దీన్నే రైతు సేవా కేంద్రం లో . 20 మంది రైతులకు జనము జలుబు విత్తనాలను అందజేశారు. . ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హరికృష్ణ , రమేష్, మోపాడు రిజర్వాయర్ నీటి సంఘం చైర్మన్ చుంచు కొండయ్య, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



# నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయాలి

## - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆదేశం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 24**

జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డు లను మంజూరు చేసేలా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ క్రిష్ణ , ఆర్డీఓలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, గృహనిర్మాణ, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో సమావేశమై రెవెన్యూ అంశాలకు సంబంధించి పిజిఆర్ఎస్ పెండింగ్, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డుల మంజూరు, రీ వెరిఫికేషన్ అఫ్ హౌస్ సైట్స్, హౌస్ సైట్ అప్లికేషన్స్, వాటర్ టాక్స్ కలెక్షన్, కోర్టు కేసుల పురోగతి, రీ సర్వే ప్రక్రియ, నిత్యావసర సరుకుల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 46,015 సిసిఆర్సి కార్డులు మంజురు చేయాలని లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు మంజూరు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో, పిజిఆర్ఎస్ లో వచ్చిన రెవెన్యు అంశాలకు సంబంధించిన ఆర్జీల పరిష్కారానికి తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి, నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. ఆర్జీల పరిష్కారానికి సంబంధించి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా ఎండార్స్మెంట్ చేశారా లేదా పరిశీలన చేయాలని డివిజనల్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నివేశన స్థలాల కోసం ఎన్ని అర్జీలు వచ్చాయి, అందులో ఎన్ని అర్హత గలవి, ఎంత స్థలం అందుబాటులో వుంది తదితర వివరాలను గ్రామాల వారీగా పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్, తహసిల్దార్ల ను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల పై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో వాటర్ ట్యాక్స్ వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా రీసర్వే ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. జిల్లా లో నిత్యావసర సరుకుల పంపిణీ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అమలు జరగాలని, అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మిప్రసన్న, కేసవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, పౌర సరఫరాల శాఖ డిఎం వరలక్ష్మి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, వివిధ సెక్షన్స్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సమగ్రాభివృద్దే వికసిత్ భారత్ లక్ష్యం -ఉమ్మడిశెట్టి శీను

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు



**పామూరు, పెన్ పవర్, జూన్24**

2047 సంవత్సరం నాటికి భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే వికసిత్ భారత్ లక్ష్యమని పామూరు మండల బిజెపి అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని వికసిత భారతదేశపు అమృతకాలం, సేవాసపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రీను అధ్యక్షతన మండల వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు దేశ ప్రగతికి మరియు రక్షణ, విద్య,వైద్య రంగాల అభివృద్ధిలో మోడీ ప్రభుత్వం అవలంబించిన విధానాలను కార్యకర్తలకు శ్రీను తెలియజేశారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమానికి హాజరైన వారితో వికసిత భారత్ 2047 కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. పట్టణంలోని ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం బిజెపి నాయకులు పెరమన విజయ్ కుమార్ చారి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సింగరాజు శివకృష్ణ, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు పఠాన్ అంజాద్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు సతీష్, మండల కార్యదర్శి పాడే అరవింద్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ జాబితా లు రూపొందించాలి

## - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ కృష్ణ





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 24**

పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించడంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. బిఎల్ఓ యాప్ నిర్వహణ, ఓటర్ జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ తదితర అంశాలకు సంబంధించి ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్సకాలపై మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం జారి చేసిన మార్గదర్సకాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని క్షేత్ర స్థాయిలో బిఎల్ఓలకు అవగాహన కల్పించడంతో పాటు ఓటర్ జాబితా రూపకల్పన, బిఎల్ఓ యాప్ నిర్వహణ, రేషనలైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కచితంగా అమలు జరిగేలా ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తొలుత బిఎల్ఓ యాప్ నిర్వహణ, ఓటర్ జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈఆర్ఓ లకు, ఎఈఆర్ఓ లకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఒ లు లక్ష్మిప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, ఈఆర్ఓ లు కుమార్, సత్యనారాయణ , జిల్లా లోని ఎఈఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గుంటుపల్లి సట్టు పోలేరమ్మ తిరుణాల






**బల్లికురవ పెన్ పవర్, జూన్ 24**

మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలోని వేంచేసి ఉన్న సట్టు పోలేరమ్మ తల్లి తిరుణాల మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. అమ్మవారి తిరునాళ్లు మూడు రోజుల పాటు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. అందులో భాగంగా అమ్మవారికి ఉదయం అర్చన, అభిషేకాలను నిర్వహించి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంకాలం అమ్మవారిని ప్రత్యేంగా అలంకరించి చాందినీ బండ్లను కట్టి మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు వచ్చారు. భక్తులకు దాతలు అన్నసంతర్పణ చేశారు. అనంతరం సాయంత్ర వేళలో కోలాటం, భారీ విద్యుత్ ప్రభలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# స్క్రీనింగ్ పరీక్షలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## - డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 24**

ఆబ ఐడి., ఇ.హెచ్.ఆర్., ఎన్.సి.డి, స్క్రీనింగ్ పరీక్షలను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం జూమ్ కాంఫరెన్సె ద్వారా వైద్య ఆరోగ్యశాఖలో అమలు అవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమములపై జిల్లాలో ఉన్న ప్రోగ్రాం అధికారులతో, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులతో ప్రాథమిక, పట్టణ ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులతో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ప్రాథమిక, పట్టణ ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులకు కేటాయించిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని, ప్రతిరోజు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి



లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ సంబంధించిన అన్ని లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ప్రతి గర్భిణీస్త్రీకి యమ్.సి.పి. కార్డు అందచేసి కార్డులో అన్ని వివరములు, అన్ని పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు, యన్.సి.డి.నోడల్ అధికారి డాక్టర్ భగీరధి మాట్లాడుతూ ఎన్.సి.డి. పరీక్షలను 15 రోజులలోగా పూర్తి చేయాలని, చేయని వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సిబ్బంది అందరు విధిగా ముఖహాజరు వేయాలని తెలిపారు. ఐ.డి.ఎస్.పి. కి సంబంధించిన ల్యాబ్ , ఫార్మసీ , ఎస్. ఫామ్ లను ప్రతిరోజు ఐ.హెచ్.ఐ.పి. యాప్ నందు ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు . ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ నభివల్లి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# చంద్రన్న సాయం మరవలేనిది

## చంద్రబాబు, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం

## పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వసంత లక్ష్మి











**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 24**

తల్లికి వందనం పథకాన్ని చంద్రన్న ప్రవేశపెట్టి తమ విద్యార్థులు చదివించుకోవడానికి ఎంతో ఉపయోగపడిందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి వద్ద మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలోని 34 వనాలుగవ వార్డులో టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ చిలకపాటి చిన్న ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాల (లూధరన్)లో నిర్వహించిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో ఆమె ముఖ్యాతిథిగా పాల్గొని తల్లికి వందనం పొందిన తల్లులు విద్యార్థులతో కలిసి ఆమె కేక్ కట్ చేసి, అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34 వ వార్డు కౌన్సిలర్ చిలకపాటి భవాని, మాజీ కౌన్సిలర్ చెవుల రంగయ్య,టౌన్ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు పూసల లక్ష్మీదేవి, సెక్రటరీ పఠాన్ భాను, విద్యార్థి తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులుగా వడ్లమాని నారాయణ చారి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 24**

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ఉత్తర్వుల మేరకు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులుగా చంద్రశేఖరపురం పట్టణమునకు చెందిన వడ్లమాని నారాయణచారి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన శక్తి మేర కృషి చేస్తానని అందరితో కలిసి విశ్వ బ్రాహ్మణ ప్రజల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని, నాపై నమ్మకంతో పదవి బాధ్యతలకు సహకరించిన అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి కుందుర్తి ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు రవి ప్రసాద్, విశ్వనాథచారి, కోశాధికారి రాచర్ల శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, సహాయ కార్యదర్శి నిమ్మకూరి మాలాద్రి మరియు సహకరించిన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## షాలెంరాజును తూలనాడటం ఆపండి

**శ్రీకాళహస్తి - పెన్ పవర్,జూన్ 24**

పాస్టర్ షాలెంరాజును తూలనాడటం ఆపాలని శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాస్టర్ షాలెంరాజు మహిళల అలంకారంపై చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారనీ, వాటికి అడ్డుకట్ట వేయాలని కోరారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పాస్టర్ షాలెంరాజు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యులకు సుపరిచితులని పాస్టర్ సుందరాజు గుర్తు చేశారు. ఆయన ఏనాడూ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు. అయినా ఆయన మహిళల అలంకారంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్ చేస్తున్నారని వాపోయారు. గత 12 సంవత్సరాలుగా దేశంలోని క్రైస్తవులపై మతపరమైన దాడులు జరుగుతుంటే మేధావులెవరూ నోరు విప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో ఓ క్రిస్టియన్ మహిళను వివస్త్రను చేసి అందరూ చూస్తుండగానే మర్మాయవాలు కోసి హతమారిస్తే ఈ మేధావులు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. క్రైస్తవులంతా మంచి, చెడుల మధ్య భక్తిని మాత్రమే బోధిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీ లోగా షాలెంరాజుపై దూషణలు ఆపకుంటే క్రైస్తవులంతా దశల వారి నిరసనలకు దిగుతారని హెచ్చరించారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పాస్టర్లు జీవమని, ఆంబ్రోస్, రవి డాని తదితరులు పాల్గొన్నారు.




# మోదీ 11 ఏళ్ల పాలనపై సంకల్ప్ సే సిద్ధి ప్రచార కార్యక్రమం







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 24**

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు చంద్రశేఖరపురం పట్టణంలో బిజెపి నాయకులు ఇండ్ల వెంకట సత్యం అధ్యక్షతన భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పరిపాలన పూర్తి చేసిన సంకల్ప్ సే సిద్ధి దేశవ్యాప్త ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో తొలిసారి ప్రధానిగా నరేంద్ర మోదీ పదవి బాధ్యతలు చేపట్టిన 2024 వరకు మూడుసార్లు పదవిలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేశారు ఈ మూడు సంవత్సరాల్లో ఆయన చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు దేశ రూపురేఖలను మార్చేశాయి మోడీ పాలనలో దేశంలో, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని పథకాలను కొనసాగిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో "సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పనిచేస్తోంది. ఇదే సమయంలో మన దేశం విశ్వగురుగా ప్రపంచ దేశాల మన్ననలను అందుకుంటోంది. దీనికి ప్రధాన కారణం నరేంద్రమోదీ సమర్థ నాయకత్వం. ప్రజలు ఆయనపై ఉంచిన నమ్మకం. మౌలిక సదుపాయాలు, ప్రజారోగ్య సంరక్షణ,సామాజిక సంక్షేమం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, హర్ ఘర్ జల యోజన, పీఎం సురక్షిత భీమా యోజన, పీఎం స్వయనిధి యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, మేగ ఫుడ్ పార్క్, ఆయుష్మాన్ భారత్, పీఎం సూర్యా ఘర్ యోజన, నారి శక్తి వందన్. ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న విధానాలు చారిత్రాత్మక సాహసోపేత నిర్ణయాల గురించి తెలియజేసారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమానికి హాజరైన వారితో వికసిత భారత్ 2047 కోసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రసారంలో భాగంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పామూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు జాజం చిన సుబ్బయ్య, మన్నేపల్లి మాల్యాద్రి ఇండ్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్య హత్య కేసులో వినోద్ కుమార్

# ఇంటిపై పోలీసుల సోదాలు







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 24**

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు విచారణ వేగవంతంగా సాగుతోంది. సదరు కేసు విచారణ అధికారి ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ వారి సిబ్బంది కలసి ఒంగోలు, కొప్పోలు రోడ్, డ్రీమ్ స్కూల్ దగ్గరలో ఉన్న బోర్లగుంట వినోద్ కుమార్ ఇంటిలో సోదాలు నిర్వహించారు. బోర్లగుంట వినోద్ కుమార్ ఇంట్లో ముద్దాయిలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు, ముద్దాయిల మధ్య జరిగిన కమ్యూనికేషన్, కీలకమైన పత్రాలు, ఖాతాల పత్రాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, రికార్డింగ్స్ వంటి పలు అంశాలను అధికారులు పరిశీలించారు. ఇంకా కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాలు, నిందితుల సంబంధాలు వెలుగులోకి తీసుకురావడంపై పోలీసులు దృష్టి సారించారు.

## చిన్నారిపై దాడి అమానుషం: ఎమ్మెల్యే సోమిరెడ్డి





**వెంకటాచలం, (పెన్ పవర్) జూన్ 24**

నెల్లూరు అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇందుకూరుపేట మండలం కుడితిపాళెం ఎస్టీ కాలనీకి చెందిన చిన్నారి చెంచమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సెల్ ఫోన్ విషయంలో గరిటె కాల్చి ముఖం, కాళ్లు, చేతులపై వాతలు పెట్టడం దుర్మార్గమన్న సోమిరెడ్డి. చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన..చెంచమ్మకు రూ.10 వేలు ఆర్థికసాయం అందించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. చెంచమ్మపై అమానుషానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం.

## శ్రీకాళహస్తి బీసీ హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆగ్రహం



**తిరుపతి - పెన్ పవర్, జూన్ 24**

శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 16 మంది విద్యార్థులు అనారోగ్యానికి లోనై శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించబడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే డిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి చరవాణి ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అనంతరం జిల్లా బీసి సంక్షేమ శాఖ అధికారితో మాట్లాడిన ఎంపీ విద్యార్దులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్య ధోరణి సహించారనిదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలసిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కి స్వాగతం పలికిన కోలా ఆనంద్





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,జూన్ 24**

శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో పాల్గొనడానికి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేసిన పటాన్ చెరువు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్కి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం వారికి శేషవస్త్రం కప్పి వేద ఆశీర్వచనంతో పాటు వాయు లింగేశ్వరుని చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేడమైనది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దామెర హరి, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, చెందు, డిల్లీ, నాని, సిద్ధూ, గిరిధర్ సాయి, రమేష్, ఆలయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బి.సి హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన వడ్లతాంగాల్

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూన్ 24**



శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు మంగళవారం నాడు ఉదయం బీసీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ గురైన అస్వస్థతకు గురైన 15 మంది బీసీ విద్యార్థుల విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన వెళ్లి ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల తంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి ఆ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది ట్రీట్మెంట్ ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .వారికి మెరుగైవైద్యం అందించాలని పర్యవేక్షణలో ఉన్న డాక్టర్ల కు చెప్పడం జరిగింది. హాస్టల్ నందు జరిగిన ఫుడ్ పాయిజన్ విషయం పై విచారణ జరిపి ప్రభుత్వం బాధ్యులపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఏర్పేడు మండల వైసిపి ఉపాధ్యక్షులు పరిశీలనలో పాల్గొనడం జరిగింది.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించండి

## ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న తల్లిదండ్రులు







**కావలి - పెన్ పవర్ ( ఆర్సి ఇంచార్జ్ ) జూన్ 24**

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన అందిస్తున్నామని మీ పిల్లల్ని మా పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ బడిలో పిల్లల పెంపు కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ కావలి పట్టణంలోని ముసునూరు ఎస్టి కాలనీలో ఏళ్ల తరబడి ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ, వసతులు లేకపోవడంతో భయాందోళన మధ్య విద్యార్థులు కాలం వెలబుచ్చాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు 36 మంది విద్యార్థులు ఒకటోవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ఎస్టి కాలనీలో సుమారు 150 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరందరూ నిరుపేదలే. అయితే ఈ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు పలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో మధ్యాహ్నం వరండాలో భోజనం చేసే సమయంలో పాఠశాలలో దుమ్ము, దూళితో నిండిపోతుందని విద్యార్థులు వాపోతున్నారు. పశువులు సైతం పాఠశాల ప్రాంగణంలోనికి వచ్చి చేరడంతో అసౌకర్యంగా మారుతుంది అని పాములు కూడా పాఠశాల లోపలికి వస్తుంటాయని విద్యార్థులు చెబుతున్నారు. అంతేకాకుండా ఆ పాఠశాల వెనుక వైపు, ముందర పెద్ద, పెద్ద గుంతలు ఉండడంతో వర్షా కాలంలో అవి నీటితో నిండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఉపాధ్యాయులు అటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విధంగా ఈ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్లు ,టీవీ తో పాటు ఇంకా అనేక వసతులు లేకపోవడంతో సమస్యల నడుమ విద్యార్థుల చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో ఇన్ని సమస్యలు ఉన్న విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని పాఠశాలలో టీవీ, ఫ్యాన్లు, ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# 5న జాతీయ లోక్ అదాలత్ 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూన్ 24**

జూలై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.... సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జూలై 5వ తేదీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్ , క్రిమినల్, చెక్ బౌన్స్, తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కచ్చిదారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సమస్యలు పరిష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అఫీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలిపారు. జూలై 5వ తేదీ ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించు కోవాలని కోరారు.

# భారీగా గంజాయి పట్టివేత

**15.5 కిలోల గంజాయిని**

**కావలి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుకున్న పోలీసులు**



**కావలి పెన్ పవర్ - జూన్ 24**

రైళ్లలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను కావలి రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 15.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే డీఎస్పీ జి. మురళీధర్ వెల్లడించారు. రైల్వే డీఐజీ ఏసుబాబు ఆదేశాల మేరకు నెల్లూరు రైల్వే సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో రైలులో నిర్వహించిన తనిఖీల్లో కావలి రైల్వే స్టేషన్ సమీపంలో ఈ గంజాయి పట్టుబడినట్లు డీఎస్పీ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో తమిళనాడు, తిరుచిరాపల్లి, రాంజీనగర్, మిల్ కాలనీ చెందిన తవామణి (65) మరియు బీహార్ పాట్నాకు చెందిన సూరజ్ కుమార్ (19) ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. రైల్వే పరిధిలో అక్రమ రవాణా నిరోధానికి నిరంతరం నిఘా కొనసాగుతుందని రైల్వే డీఎస్పీ మురళీధర్ స్పష్టం చేశారు. ఈ గంజాయి రవాణా ఒడిశా నుంచి ఆంధ్రప్రదేశ్, చెన్నై మీదుగా కేరళ వరకు జరుగుతోందని ఆయన తెలిపారు.ఈ మధ్యకాలంలో రైళ్లలో జరిగిన చైన్ స్నాచింగ్‌లపై కూడా త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని డీఎస్పీ మురళీధర్ చెప్పారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న రైల్వే పోలీసులు

**కావలి పెన్ పవర్ జూన్ 24**

కావలి పట్టణంలో రైల్వే స్టేషన్లో ఆగి ఉన్న ట్రైన్ ని ఇద్దరు వ్యక్తులు గంజాయి తరలిస్తుడుగా అనుమానాస్పదంతో రైల్వే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించుగా 15.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ, ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంలో వీరిని అదుపులోకి తీసుకోవడంతో విచారించిన గంజాయి తరలిస్తున్నట్టు తెలపడంతో వారి దగ్గర ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ కి తరలించారు. ముద్దాయిలని పట్టుకోవడంలో చాకిచక్యం గా వ్యవహరించిన కావలి రైల్వే ఎస్సై సిబ్బందిని అభినందించారు.



## కాకాణి నకిలీపత్రాల కేసు...

# తెలుగు రాష్ట్రాల్లోనే ఒక సంచలనం

**రాజకీయ ప్రత్యర్థులపై ఇలాంటి ప్రయత్నం చేయడం అదే తొలిసారి.**

**విదేశాల్లో నా కుటుంబానికి ఆస్తులున్నాయని ప్రజలు అనుమానించే పరిస్థితి తెచ్చారు.**

**ఎవరిపైనా నేను తప్పుడు కేసులు పెట్టించను...అలాంటి దుర్మార్గాలకు నేను పాల్పడను.**

**సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.**





**వెంకటాచలం, (పెన్ పవర్) జూన్ 24**

విదేశాల్లో సోమిరెడ్డి కుటుంబానికి వెయ్యి కోట్ల ఆస్తులున్నాయంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డి సృష్టించిన నకిలీ డాక్యుమెంట్ల కేసుకు సంబంధించి సివిల్ డిఫర్మేషన్ వాయిదాకు నెల్లూరు కోర్టులో హాజరైన సర్వేపల్లి శాసనసభ్యులు చంద్రమోహన్ రెడ్డి. అనంతరం మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ.... నెల్లూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అభినందనలు. కోర్టు వాయిదాకు హాజరయ్యాను. నాకు, నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులు ఉన్నాయని కాకాణి గోవర్ధన్ రెడ్డి నకిలీ పత్రాలు సృష్టించిన ఘటనకు సంబంధించి సివిల్ డిఫర్మేషన్ కేసు అది. ఈ కేసును జూలై 15వ తేదీకి వాయిదా వేశారు..ఇదే ఘటనలో క్రిమినల్ డిఫర్మేషన్ కేసు విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో నడుస్తోంది. ఆ కేసు వాయిదాకు నిన్న హాజరయ్యాను...రెండు గంటల సేపు నా స్టేట్మెంట్ రికార్డు చేశారు..రేపు కూడా అదే కేసు విచారణ జరగనుంది. ఇవి గాక వైసీపీ పాలనలో నాపై అక్రమంగా బనాయించిన కేసుల వాయిదాలకు కూడా తిరుగుతున్నాను. వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని కాకాణి నకిలీ పత్రాలు చూపించిన రోజు నేను కేసు పెట్టకపోతే ప్రజలు నన్ను అవినీతిపరుడిగా భావించేవారు. క్రిమినల్ కేసు పెట్టడంతో పాటు సివిల్ అండ్ క్రిమినల్ డిఫర్మేషన్ సూట్ లు కూడా దాఖలు చేశాను. రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుగుతుంటాయి...కానీ నకిలీ పత్రాలు తయారు చేయించి ప్రత్యర్థులపై నిందలు వేసే ప్రయత్నం చేయడం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే తొలిసారి. నాకు, నా సతీమణికి, నా కుమారుడికి హాంకాంగ్, మలేషియా, సింగపూర్, బ్యాంకాక్ లో వెయ్యి కోట్ల విలువైన ఆస్తులున్నాయంటే కొందరైనా అనుమానించే పరిస్థితి వస్తుంది. ఆస్తుల పత్రాలు, బ్యాంకు లావాదేవీల పత్రాలు, పాస్ పోర్టులు, వీసాలు, ఇమ్మిగ్రేషన్ స్టాంపులు, రూ.500 కోట్ల విలువైన పవర్ ప్రాజెక్ట్ ఉన్నట్లు గోవర్ధన్ రెడ్డి నకిలీ పత్రాలు తయారుచేసి మీడియా ముందు పెట్టాడు. మలేషియాలో 68 ఎకరాల భూములు, ప్లాట్, మూడు బిల్డింగులు ఉన్నట్లు చూపాడు. నాకు తెలియకుండానే ఎవరైనా నా పేరుతో ఆస్తులు పెట్టేశారేమో.. అదృష్టవంతుడిని అనుకున్నాను...తీరా చూస్తే అదంతా కాకాణి మాయ అని తేలింది. నకిలీ పత్రాలు తయారుచేయించిన వ్యక్తి హ్యాపీగా బెయిల్ పై తిరుగుతుంటే, కాకాణి నమ్మి పత్రాలు తయారు చేసిన వారు జైలు జీవితం గడిపారు. 2014 కల్తీ మద్యం కేసుల్లోనూ ఇదే పరిస్థితి...కాకాణి జైలుకు పోకుండా తప్పించుకోగా, ఆయన కిందోళ్లు మాత్రం ఊచలు లెక్కపెట్టి వచ్చారు. వైసీపీ నేతల మాదిరిగా నేను మాత్రం తప్పుడు కేసులు పెట్టను..అలాంటి దుర్మార్గాలకు నేను పాల్పడను. 2014 నుంచి నమోదైన కల్తీ మద్యం, నకిలీ పత్రాలు, ల్యాండ్, మైన్, వైన్ స్కాముల కేసులన్నింటిలో కోర్టుల్లో ట్రయల్స్ ప్రారంభమవుతున్నాయి...కాకాణి పాపం పండక తప్పని పరిస్థితి. న్యాయస్థానాలు ఉన్నాయి...దేవుడు ఉన్నారు..ప్రజలు అంతా గమనిస్తున్నారు అన్నారు.

# గర్భవతులు రక్తహీనతను అధికమించాలి



**కావలి పెన్ పవర్ జూన్ 24**

కావలి పట్టణం లోని అరుంధతి పాలెం లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మహిళలకు, గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్య పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాజీవ్ నగర్ పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ మేఘనాద్ చౌదరి వైద్య పరీక్షలు నిర్వహించరు అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటూ గర్భవతులు రక్తహీనతను అధికమించాలని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి,డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, పి.హెచ్.సి కమ్యూనిటి ఆర్గనైజర్ సునీత, ఎ.యన్. యమ్.సోనియా, ఆషా కార్యకర్త సౌందర్య,వార్డు మహిళా సంక్షేమ కార్యదర్శిలు బిందు,దివ్య, అంగనవాడీ టీచర్లు విజయలత, విజయకుమారి,గర్భవతులు,బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూన్ 24**



శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబుతో కలిసి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నటువంటి బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించి సంబంధిత అధికారులు మరియు వైద్యులతో సంప్రదించి విద్యార్థులకు మెరుగైన వైద్య అందించాలని దీనికి కారణమైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్లే విష ఆహారం పిల్లలకు పెట్టడం జరిగిందని, ఇటువంటి నిర్లక్ష్యం ధోరణిని వీడాలని తెలియజేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ భవిష్యత్తు వారేనని, విద్యార్థులపై అధికారుల వైఖరి ఖండించదగినదని దీనికి కారుకులైనటువంటి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, గురుమూర్తి, దేవదానం, దాసరి రత్నం, మురళి, బాబు, సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, నవీన్, చందు, శంకర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త.. ఆటో సెటిల్మెంట్ లిమిట్ రూ.5లక్షలకు పెంపు




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పీఎఫ్ సౌకర్యాన్ని పొందుతుంటారు. ఈ క్రమంలో భవిష్యనిధి సంస్థ అత్యవసర అవసరాల కోసం డబ్బును విత్ డ్రా చేసుకునే అనుమతిని ఆటోమేట్ చేస్తున్నట్లు కొన్ని నెలల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ సౌకర్యం లిమిట్ భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ అడ్వాన్స్ క్లెయిమ్స్ కోసం ఆటో సెటిల్మెంట్ లిమిట్ గతంలో ఉన్న రూ.లక్షను ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది అత్యవసర నిధులు అవసరమైన సమయంలో వేగంగా, ఎక్కువ మొత్తాన్ని చేతికి పొందేందుకు వెసులుబాటు కల్పిస్తుందని ఈపీఎఫ్ఓ వెల్లడించింది. పైగా ఈ క్లెయిమ్స్ కేవలం 3 రోజుల్లోనే ఆటోమెటిక్ విధానంలో సెటిల్ చెయబడతాయని లేబర్ మంత్రి మన్సుక్ మాండవియ వెల్లడించారు. చెల్లింపులను ఆటోమేట్ చేయటం ద్వారా ఆలస్యాలను తగ్గించటం, ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను తొలగించటం లక్ష్యంగా తీసుకురాబడింది. అడ్వాన్స్ క్లెయిమ్ విత్ డ్రా విధానాన్ని తొలిసారిగా ఈపీఎఫ్ఓ కరోనా మహమ్మారి సమయంలో తీసుకురాబడింది. అయితే ప్రస్తుతం ఈ సౌకర్యం కింద పరిమితిని పెంచటం హర్షనీయంగా చాలా మంది చెబుతున్నారు. దీనికి ముందు మే 2024 వరకు విత్ డ్రా పరిమితి రూ.50వేలుగా ఉండగా.. ఆటోమెటిక్ సెటిల్మెంట్ కింద విత్ డ్రా పరిమితిని ఈపీఎఫ్ఓ రూ.లక్షకు పెంచింది. పీఎఫ్ సభ్యులకు వేగవంతమైన సేవలను అందించే లక్ష్యంగా ఈ అడుగులు వేస్తున్నట్లు కేంద్రం చెబుతోంది.

# అమరావతిలో మరోసారి ల్యాండ్ పూలింగ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతిలో మరోసారి ల్యాండ్ పూలింగ్ కి ప్రభుత్వం సిద్దమైన సంగతి తెలిసిందే. మంగళవారం ( జూన్ 24 ) జరిగిన కేబినెట్ భేటీలో ఇందుకు ఆమోదం తెలిపింది ఏపీ కేబినెట్. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పార్థసారథి. ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కిం ప్రకారం మరో విడత భూ సమీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్...విద్యా సంస్థలు.. ఆసుపత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని అన్నారు మంత్రి పార్థసారథి.2015 లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగిందని.. అసైన్మెంట్ భూముల విషయంలో స్థానిక అధికారులుతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందని అన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం ఆధార్ , పాస్ పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు మంత్రి పార్థసారథి. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు భూములు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నామని అన్నారు.ఈ ఏడాదిలో 25 క్యాబినెట్ సమావేశాలు జరిగాయని.. కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నామని అన్నారు మంత్రి పార్థసారథి. గతంలో లాగా సీఎంకు ఇష్టం వచ్చినప్పుడు కేబినెట్ పెట్టడం, సీఎంకు ఇష్టమైన ఎజెండాతో క్యాబినెట్ సమావేశాలు పెట్టలేదని అన్నారు.మంత్రుల అభిప్రాయంతో స్పష్టమైన నిర్ణయాలు తీస్కుంటున్నామని.. 10 సెంట్ల స్థలం నుంచి ఎకరాల కేటాయింపు వరకు కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీస్కుంటున్నామని అన్నారు.అమరావతిలో జిఎడి టవర్, హెచ్ ఓ డి టవర్లు, ఎన్సీసి, షాపూర్ జి పల్లోంజీ, ఎల్ అండ్ టీ కి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు మంత్రి పార్థసారథి.

# పురందేశ్వరి వెనుకబడ్డారా.. సర్వేలు ఏం చెబుతున్నాయి.. ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ బీజేపీ చీఫ్గానే కాకుండా.. రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా కూడా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలను మెప్పించడంలో వెనుకబడ్డారా? పార్లమెంటు నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించలేక పోతున్నారా? ప్రజలకు ఆమెకు మధ్య సత్సంబంధాలు తగ్గిపోతున్నాయా? అంటే.. ఔననే అంటున్నాయి .. సర్వే సంస్థలు. తాజాగా ఏడాది పాలన ముగిసిన తర్వాత.. రాష్ట్రంలో ఎంపీల పనితీరుపై సర్వేలు జరిగాయి. వీటిలో 10వ స్థానంలో పురందేశ్వరి నిలవడం గమనార్హం.రాష్ట్రంలో 25 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు. వీరిలో ప్రజలకు చేరువైన వారు.. ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నవారు? నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్న వారు..? ఇలా.. అనేక కోణాల్లో సర్వే సంస్థలు ప్రజల నాడిని తెలుసుకునే ప్రయత్నం చేశాయి. ఈ క్రమంలో ఒక సంస్థ చేసిన సర్వేలో తొలి నుంచి 10వ స్థానంలో పురందేశ్వరి చోటు దక్కించుకున్నారు. మరో సంస్థ చేసిన సర్వేలో ఆమె 12వ స్థానంలో ఉన్నారు. సరే.. మొదటితే పరిగణనలోకి తీసుకున్నా.. ఆమె పనితీరు పుంజుకోవాల్సిన అవసరం ఉంది.

**ఏంటి కారణాలు?**


పురందేశ్వరి వెనుకబడి ఉండడానికి కారణాలు చాలానే ఉన్నాయని సర్వే సంస్థలు తెలిపాయి. ప్రజలకు ఆమె దూరంగా ఉంటున్నాన్నది ప్రధాన సమస్య. తాను చేయాల్సిన పనులను కూడా వదిలేసి.. అంతా రాష్ట్ర ప్రభుత్వమే చూసుకుంటుందన్న ధోరణిలో ఆమె వ్యవహరిస్తున్నారన్నది మరో సమస్య. వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఉంటానని.. సమస్యలు పరిష్కరిస్తానని పురందేశ్వరి గతంలోనే ప్రకటించారు. కానీ, అలా అయితే.. పరిస్థితి ఇలా ఉండదుకదా! ప్రజలు ఎక్కువగా ఆమెను చూసి చాలా కాలమైందని చెబుతున్నారు. నిజానికి రాష్ట్ర బీజేపీ పార్టీ చీఫ్గా ఉన్న నేపథ్యంలో పురందేశ్వరి బిజీగా ఉన్నారు. కానీ, ఆమె తన వారిని ఇక్కడ పెట్టుకుని ప్రజలకు.. ఆమెకు మధ్య సంబంధాలు తొలిగిపోకుండా చూసుకోవాలి. కానీ, ఈ ప్రయత్నం చేయడం లేదు. పైగా ఎవరినీ ఆమె విశ్వసించడం లేదన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది. దీనికి తోడు రాజమండ్రిలో సమస్యలే లేవన్నట్టుగా ఆమె వ్యవహరిస్తున్నారన్న టాక్ కూడా వినిపిస్తోంది. సో.. ఈ కారణంగానే పురందేశ్వరి బాగా వెనుకబడ్డారన్నది సర్వేలు చెబుతున్న మాట. మరి ఆమె తన పద్ధతిని మార్చుకుంటారో లేదో చూడాలి.

# పెట్రోల్, డీజిల్ సంక్షోభం..! ఇండియా ఎందుకు సేఫ్.. ఆ రాతి గుహలే కాపాడుతున్నాయా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం వస్తుందని ప్రపంచ దేశాలు భయపడుతున్నాయి. ఇరాన్ ఆర్మూజ్ జలసంధిని మూసివేస్తే పరిస్థితి ఏంటనే ఆందోళనలో వివిధ దేశాలు ఉన్నాయి. క్రూడ్ ఆయిల్ దిగుమతి ఆగిపోతే ఆర్థిక సంక్షోభంతో దివాళా తీసే పరిస్థితి వస్తుందనే భయంలో ఉన్నాయి. కానీ ఇండియా మాత్రం సేఫ్ గా ఉన్నట్లు ప్రకటించింది. అందుకు కొన్ని శతాబ్దాల క్రితం నుంచి ఇండియా అమలు చేస్తూ వస్తున్న మాస్టర్ ప్లానే కారణమని తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా భూగర్భంలో నిర్మించిన రాతి గుహలు ఇవాళ ఇండియాను సంక్షోభం నుంచి బయటపడేశాయని చెబుతున్నారు. ఏంటి ఈ రాతి గుహలు.. దేశ వ్యాప్తంగా ఎక్కడెక్కడున్నాయి.. క్రూడ్ ఆయిల్ నిల్వలో ఎలా ఉపయోగపడుతున్నాయో తెలుసుకుం దాం.ఇరాన్ ఆర్మూజ్ జలసంధి మూసివేసినా ఇండియాకు ఎలాంటి నష్టం లేదని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి ప్రకటించారు. అందుకు కారణం భారత్ కు క్రూడ్ ఆయిల్ రిజర్వ్ ఉండటమే. దేశ వ్యాప్తంగా చాలా ఆయిల్ రిజర్వ్ ఉన్నప్పటికీ మూడు కీలక భూగర్భ ఆయిల్ స్టోరేజ్ గుహలు ఏ సంక్షోభం వచ్చినా ఎదుర్కనేలా ఉన్నాయని చెప్పారు. ఇండియా కొన్ని మిలియన్ మెట్రిక్ టన్నుల ఆయిల్ ను నిల్వ ఉంచుకుంటుంది. స్ట్రాటజిక్ పెట్రోలియ రిజర్వ్ (SPR) లో భాగంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో ఉన్న అతి పెద్ద భూగర్భ రాతి గుహలలో స్టోర్ చేసుకుంటూ వస్తోంది ఇండియా. ఒడిశా, కర్ణాటకలో మరో రెండు నిల్వ కేంద్రాలు కూడా ఇందులో కీల కంగా మారాయి. మిడిల్ ఈస్ట్ లో వస్తున్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం పడకుండా ఆయిల్ నిల్వ చేసుకుంటుంది భారత్.

**హార్మూజ్ జలసంధి:**

గత 12 రోజులుగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలకు ఆయిల్ రవాణాలో కీలకమైన హార్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ ప్రక టించింది. ఇదే ఇప్పుడు ప్రపంచ దేశాలను భయపెడుతున్న అంశం. పర్షియన్ దేశాలతో పాటు సౌదీ అరేబియా, కువైట్, ఇరాక్ మొదలైన దేశాలు ఈ 33 కిలోమీటర్ల జలసంధిపైనే ఆధారపడి ఉన్నాయి. ఎగుమతులు, దిగుమతులకు ఈ జలసంధే ఆధారం. ఒకవేళ ఇరాన్ సరఫరా ఆపేసినా ఈ దేశాల నుంచి క్రూడ్ ఇంపోర్ట్ చేసుకోవచ్చు. కానీ జలసంధిని మూసివేస్తే ఇక అది క్లిష్టతరంగా మారుతుంది. ఆయిల్ తో పాటు




నేచురల్ గ్యాస్ సరఫరా కూడా జలసంధి నుంచే ఉన్న ఏకైక సులువైన మార్గం. ప్రపంచంలో అత్యధిక క్రూడ్ దిగుమతి చేసుకునే దేశాలలో ఇండియా మూడో స్థానంలో ఉంది. 80 శాతం క్రూడ్ ఆయిల్ ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిందే. ఈ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. అయితే యుద్ధం కారణంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు ప్రపంచ వ్యాప్తంగా పెరిగినా.. ఇండియా మాత్రం ఎలాంటి ఆందోళనకు గురికావడం లేదు. దీనికి కారణం ముందస్తుగా అనుసరించిన విధానాలే.

**ఆయిల్ సప్లై అవాంతరాలను ఎలా అధిగమించింది..**

మూడో అతిపెద్ద ఆయిల్ ఇంపోర్టర్ అయిన ఇండియా.. దిగుమతికి సంబంధించి ఒకటి రెండు దేశాలపై ఆధారపడకుండా లిస్టును డైవర్సిఫై చేసుకుంది. భవిష్యత్తులో ఇలాంటి క్లిష్ట పరిస్థితులు వస్తాయని తెలిసి చాలా దేశాలతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుంది. అందులో భాగంగా అమెరికా, నైజీరియా, అంగోలా, బ్రెజిల్ తదితర దేశాలను లిస్టులో చేర్చుకుంది. ఈ దేశాల నుంచి క్రూడ్ రావాలంటే సూయిజ్ కెనాల్, పనామా కెనాల్ లాంటి వాటి నుంచి రావాల్సి వస్తుంది. ఇది రవాణా దూరంతో పాటు ఖర్చులను కూడా పెంచే మార్గం. అయినప్పటికీ ఒకరిపైనే ఆధారపడకుండా ఉండేందుకు ఈ దేశాలతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుంది. దీంతో హార్మూజ్ జలసంధి మూసివేసినా ఎలాంటి ప్రభావం పడకుండా సేఫ్ గా ఉంది ఇండియా. దీనికి తోడు రష్యా నుంకి కంటిన్యూగా క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేస్తూనే ఉంది. ఉక్రెయిన్–రష్యా యుద్ధం కారణంగా రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు ఆపేయాలని అమెరికా హెచ్చరించినా ఇండియా తన చిరకాల స్నేహితుని నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటూ నిల్వలు పెంచుకుంది. ఇక నుంచి రోజుకు 2.2 మిలియన్ బ్యారల్ ను దిగుమతి చేసుకోవాలని సిద్ధమైంది. ఇది ఇరాక్, సౌదీ అరేబియా దేశాలతో కొనే ఆయిల్ కంటే ఎక్కువ అని కేప్లర్ రిపోర్ట్ ద్వారా వెల్లడించింది.

**భూగర్భ రాతి గుహలు.. భారత్ వ్యూహం:**

ఇండియాకు మూడు కీలకమైన భూగర్భ రాతి గుహలు ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 90 మీటర్ల కింద ఉన్న ఈ గుహలు కిలోమీటర్ లోతు వరకు ఉన్నాయి. విశాఖపట్నం లో ఉన్న ఎల్పీజీ గుహ.. 196 మీటర్ల లోతులో అంటే.. సముద్ర లోతు కంటే కింద ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత లోతులో ఉన్న స్టోరేజ్ సెంటర్. ఈ మూడు రాతి గుహలలో 5.33 మిలియన్ మెట్రిక్ టన్స్ క్రూడ్ ఆయిల్ చేసుకునే సామర్థ్యం ఉంది.ద

ఇది ఇండియా పది రోజులు వాడుకునే సామర్థ్యం. దీనికి తోడు 2021లో మరో రెండు స్టోరేజ్ కేంద్రాల ఏర్పాటుకు ఆదేశించింది. ఒడిశా చాందిఖోల్ లో 4 MMT, కర్ణాటక పదూర్ లో 2.5 MMT సామర్థ్యం ఉన్న స్టోరేజ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇవి కూడా పూర్తైతే ఇండియా 22 రోజుల పాటు డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా ఉండగలదు. అయితే ఇటీవల తీసుకొచ్చిన గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ఇండియాకు మరికొంత ఆయిల్ సేవ్ అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఎలక్ట్రిక్, సీఎన్జీ వాహనాల పెంపుతో మునుపటికి ఉన్న ఆయిల్ డిమాండ్ కాస్త తగ్గుతూ వస్తోంది. రానురాను క్రూడ్ ఆయిల్ పై ఆధారపడకుండా ఉండేందుకు మరిన్ని ప్రణాళికలు రచిస్తోంది. సో.. ఇరాన్ ఆర్మూజ్ జలసంధి మూసివేసినా.. ఒక 22 రోజులు వాడుకునే నిల్వలు ఇండియా దగ్గర ఉంటాయి. అంతలోపు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని సేఫ్ గా ఉండనుందని Kpler నివేదిక ద్వారా తెలుస్తోంది.

# ఎమర్జెన్సీ అసలెందుకు విధించారు..? .. ఈ విషయాలు తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమర్జెన్సీ. ఈ మాట అన్నా.. విన్నా.. 1975–77 మధ్య దేశంలో అధికారికంగా జరిగిన అనేక అకృత్యాలు కళ్ల ముందుకు వస్తాయి. ఒకటా రెండా.. అనేక అకృత్యాలు ఆనాడు జరిగాయని నాయకులు రాసిన పుస్తకాలే కాదు.. చరిత్ర పరిశోధకులు రాసిన గ్రంధాల్లోనూ తెలుస్తాయి. రాజ్యాంగం అందరికి అన్నీ ఇచ్చింది. స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించింది. ఇదే రాజ్యాంగంలో కీలకమైన 352 (1) ఆర్టికల్ ఎమర్జెన్సీని కూడా ప్రసాదించింది. అయితే.. ఇది దుర్వినియోగం అవుతుందని కానీ.. ప్రజలను రాచి రంపాన పెడుతుందని కానీ.. నాటి రాజ్యాంగ కర్తలు ఊహించలేదు. ఇదే.. ఆనాటి ప్రధాని ఇందిరమ్మకు ఆయుధంగా మారింది. ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తియిన నేపథ్యంలో.. ప్రత్యేక కథనం..

**అసలెందుకు విధించారు..?**

దేశంలో ఎమర్జెన్సీని విధించడానికి ఒకే ఒక్క కారణం.. ప్రధానిగా ఉన్న ఇందిరమ్మ ఎన్నిక చెల్లదని అల హాదాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడమే. ఆశ్చర్యంకాదు.. నిజం. 1971లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇందిర మ్మ ఉత్తరప్రదేశ్లోని రాయ్బరేలీ నియోజకవర్గం నుంచి విజయం దక్కించుకున్నారు. అంతేకాదు.. ఆ ఎన్నికల్లో ఆమె %–%గరీబీ హఠావో%–%(పేదరిక నిర్మూలన)పిలుపునిచ్చారు. దీంతో ప్రజలు కుప్పల తెప్పలుగా కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపారు. ఫలితంగా 352 పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ విజయం దక్కించుకుని చరిత్రను తిరగ రాసింది.

అయితే.. ఇందిరా గాంధీపై రాయ్ బరేలి నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ నాయకుడు రాజ్ నారాయ ణ్ పోటీ చేసి ఓడిపోయారు. ఇందిరమ్మకు 1.83 లక్షల ఓట్లు వస్తే.. రాజ్కు 71,499 ఓట్లు వచ్చాయి. ఇప్పటి మాదిరిగానే.. అప్పట్లోనూ ముందస్తు ఎన్నికల చర్చ ఉండేది. ప్రీపోల్ సర్వేల్లో రాజ్ విజయం పక్కా అని తేలింది. కానీ.. ఆయన చిత్తుగా ఓడిపోయారు. ఇక, ఎమర్జెన్సీకి.. ఇక్కడే బీజం పడింది. ఎన్నిక ల్లో తనపై గెలిచిన ఇందిరమ్మది – నిజాయితీ విజయంద– కాదంటూ...రాజ్ నారాయణ్ యూపీలోని అలహాబాద్ కోర్టులో పిటిషన్ వేశారు.అవినీతికిపాల్పడ్డారని..ఎన్నికల అధికారులను కొనుగోలు చేశారని. ఇంటింటికీ డబ్బులు



పంచారని ఆయన ఆధారాలతో సహా నిరూపించారు. కానీ.. అప్పటికే ఇందిరమ్మ ప్రధాని కావడం.. గమనార్హం. ఇక, అలహాబాద్ హైకోర్టు ఇందిరమ్మ అవినీతికి పాల్పడే గెలిచారని.. ఆమె ఎన్నిక చెల్లదని.. తక్షణం రాజీనామా చేయాలని 1975, జూన్ 12న తీర్పు ఇచ్చింది. దీంతో హుటాహుటిన ఇందిర సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా ఎదురు దెబ్బే తగిలింది. ఇందిర అవినీతికి పాల్పడ్డారని.. ఓటర్లకు డబ్బులు పంచారని సుప్రీంకోర్టు కూడా తీర్పు చెప్పింది.అయితే.. ఆమెకు ఉన్న ప్రత్యేక సదుపాయాలను మాత్రమే రద్దు చేస్తున్నామని.. జీతం భత్యం లేని ప్రధానిగా ఆమె కొనసాగవచ్చని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు 1975, జూన్ 25న సాయంత్ర 6 గంటలకు సుప్రీంకోర్టు వెలువరిచింది. నిజానికి అప్పటికే మళ్లీ ఎన్నికలకు దేశం రెడీ అవుతోంది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు ఉన్నాయనగా.. వచ్చిన తీర్పుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ తప్ప.. అన్ని పార్టీల వారూ సంబరాలు చేసుకున్నారు. దీంతో రగిలిపోయిన ఇందిరమ్మ.. పట్టరాని ఆవేశానికి గురయ్యారు.

ఈ క్రమంలోనే సుప్రీం తీర్పు వచ్చిన కొన్ని గంటల్లో అంటే.. 1975, జూన్ 25న రాత్రి 11.45 నిమిషాలకు దేశంలో ఆర్టికల్ 352(1) ప్రకారం.. ఎమర్జెన్సీ విధిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని అప్పటి రాష్ట్రపతి ఫ్రకృద్దీన్ అలీ అహ్మద్ ఏమాత్రం ఆలోచన లేకుండా.. క్షణాల్లో ఆమోదించారు. అంతే.. అప్పటి వరకు సంబరాల్లో మునిగి తేలిన నాయకులు తెల్లారేసరికి జైళ్లలో ఉన్నారు. ఇందిరమ్మకు, ఆమె నిర్ణయాలకు వ్యతిరేకంగా వార్తలు రాసిన పత్రికలను మూసేశారు.

అంతేకాదు.. పత్రికలకు సెన్సార్ షిప్ను కఠినంగా అమలు చేశారు. అంటే.. పత్రికలు ముద్రించాక.. వాటిని సెన్సార్ బోర్డుకు పంపించి.. అక్కడ అనుమతి తీసుకుంటేనే ప్రజాబాహుళ్యంలోకి వదిలి పెట్టారు. ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపారు. ప్రాథమిక హక్కులను నిర్వీర్యం చేశారు. ఇలా రెండేళ్ల పాటు దేశంలో అనేక అకృత్యాలు జరిగాయి. మన తెలుగు నాయకులు(వెంకయ్యనాయుడు వంటివారు) కూడా జైళ్లకు వెళ్లడం గమనార్హం. ఇదీ.. ఎమర్జెన్సీకి కారణమైన అసలు ఘట్టం. నేటికి దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి.

# పంత్‌కు ఐసీసీ షాక్.. అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి.. ఖాతాలో డిమెరిట్ పాయింట్!

- టీమిండియా కీపర్ రిషభ్ పంత్‌పై ఐసీసీ క్రమశిక్షణ చర్య
- హెడింగ్లీ టెస్టులో అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసిన పంత్
- ఐసీసీ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.8 ఉల్లంఘనగా నిర్ధారణ
- తప్పు ఒప్పుకోవడంతో విచారణ లేకుండానే ముగిసిన వివాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్.. ఐసీసీ ఆగ్రహానికి గురయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న హెడింగ్లీ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా అంపైర్ నిర్ణయం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినందుకు గాను ఐసీసీ అతడిని మందలించింది. ఈ ఉల్లంఘన కారణంగా పంత్ ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8ను పంత్ ఉల్లంఘించినట్లు తేలింది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 61వ ఓవర్ సమయంలో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ క్రీజులో ఉండగా, బంతి ఆకృతి విషయమై పంత్ అంపైర్లతో చర్చించాడు. బంతిని పరిశీలించిన అంపైర్లు, దానిని మార్చడానికి నిరాకరించారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన పంత్, బంతిని అంపైర్ల ముందే నేలకేసి కొట్టాడు. ఇది అంపైర్ల నిర్ణయాన్ని ధిక్కరించడంగా పరిగణించారు. దాంతో ఆన్-ఫీల్డ్ అంపైర్లు క్రిస్ గఫానీ, పాల్ రీఫిల్, థర్డ్ అంపైర్ షర్ఫుద్దౌలా ఇబ్నే షాహిద్, ఫోర్త్ అంపైర్ మైక్ బర్న్స్ ఈ విషయాన్ని మ్యాచ్ రిఫరీ దృష్టికి తీసుకెళ్లారు. గత 24 నెలల కాలంలో పంత్‌కు ఇదే మొదటి తప్పిదం కావడం గమనార్హం. ఎమిరేట్స్ ఐసీసీ ఎలైట్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీలలో ఒకరైన రిచీ రిచర్డ్‌సన్ ప్రతిపాదించిన శిక్షను పంత్ అంగీకరించడంతో ఈ విషయంపై అధికారిక విచారణ అవసరం లేకుండానే పరిష్కారమైంది. ఇక, ఐసీసీ నిబంధనల ప్రకారం లెవెల్ 1 ఉల్లంఘనలకు అధికారిక మందలింపుతో పాటు ఆటగాడి మ్యాచ్ ఫీజులో గరిష్ఠంగా 50 శాతం కోత విధించవచ్చు. అలాగే ఒకటి లేదా రెండు డిమెరిట్ పాయింట్లను కూడా కేటాయించవచ్చు.

# భారత్-పాక్ క్రికెటర్ల ఆలింగనం.. కౌంటీ మ్యాచ్‌లో అరుదైన దృశ్యం!

- కౌంటి ఛాంపియన్‌షిప్‌లో ఇషాన్ కిషన్, మొహమ్మద్ అబ్బాస్ జంటగా వికెట్
- వికెట్ తీశాక ఒకరినొకరు ఆలింగనం చేసుకున్న భారత్, పాక్ ఆటగాళ్లు
- యార్క్‌షైర్‌పై అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ మెరుపు అర్ధశతకం
- నాటింగ్‌హామ్‌షైర్ తరపున ఆడుతున్న కిషన్, అబ్బాస్







**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్, పాకిస్థాన్ క్రికెటర్ మొహమ్మద్ అబ్బాస్ కలిసి ఒక వికెట్‌ను సాధించి, మైదానంలో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, ఈ సంఘటన క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. నాటింగ్‌హామ్‌షైర్, యార్క్‌షైర్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ పేసర్ మొహమ్మద్ అబ్బాస్ వేసిన ఒక లెంగ్త్ బంతిని యార్క్‌షైర్ ఓపెనర్ ఆడమ్ లిత్ ఎదుర్కోగా, బంతి బ్యాట్ అంచును తాకింది. వికెట్ల వెనుక ఉన్న ఇషాన్ కిషన్ ఆ క్యాచ్‌ను అందుకున్నాడు. వికెట్ పడిన వెంటనే అబ్బాస్, కిషన్ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ వీడియోను నాటింగ్‌హామ్‌షైర్ తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో "ది పర్ఫెక్ట్ స్టార్ట్!" అంటూ పంచుకుంది. ఇదే మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ బ్యాట్‌తోనూ అదరగొట్టాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరపున తన అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ అద్భుతమైన అర్ధశతకం సాధించాడు. సోమవారం యార్క్‌షైర్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ డామ్ బెస్, న్యూజిలాండ్ పేసర్ విల్ ఓరూర్కే వంటి అంతర్జాతీయ స్థాయి బౌలర్లున్నప్పటికీ కిషన్ తనదైన దూకుడు శైలిలో బ్యాటింగ్ చేశాడు. కేవలం 98 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 పరుగులు చేశాడు. ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో సమాచారం ప్రకారం, ఇషాన్ కిషన్ రెండు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌ల కోసం నాటింగ్‌హామ్‌షైర్‌తో స్వల్పకాలిక ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో అతను ట్రెంట్ బ్రిడ్జ్‌లో యార్క్‌షైర్‌తో జరుగుతున్న మ్యాచ్‌తో పాటు, టౌంటన్‌లో సోమర్‌సెట్‌తో జరగబోయే మ్యాచ్‌కు కూడా ఆడనున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆటగాడు కైల్ వెర్రెయిన్ జింబాబ్వేతో రెండు టెస్టుల సిరీస్‌లో ఆడుతున్నందున, అతని స్థానంలో కిషన్ జట్టులోకి వచ్చాడు.

# 2026 టీ20 వరల్డ్ కప్‌కు అర్హత సాధించిన కెనడా.. టోర్నీ ఆడబోయే 13 జట్లు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026లో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ పోట్టి సమరానికి ఇప్పటికే 12 జట్లు నేరుగా అర్హత సాధించగా.. క్వాలిఫయర్ ద్వారా కెనడా జట్టు తమ బెర్త్ ను కన్ఫర్మ్ చేసుకుంది. ఒంటారియోలోని కింగ్ సిటీలో జరిగిన అమెరికాస్ రీజినల్ క్వాలిఫైయర్‌లో కెనడా మూడు విజయాలతో క్వాలిఫై అయింది. కెనడియన్లు వరుసగా బహామాస్, బెర్ముడా, కేమన్ దీవులపై విజయం సాధించి ఈ టోర్నీకి అర్హత సాధించిన 13వ జట్టుగా నిలిచింది. అవతరించింది.

2024 టీ20 వరల్డ్ కప్ లో కెనడా ఆడినప్పటికీ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా ఆటోమేటిక్ అర్హత సాధించడంలో విఫలమైంది. దీంతో క్వాలిఫై మ్యాచ్ లు ఆడాల్సి వచ్చింది. ఆతిధ్య దేశాలైన భారత్, శ్రీలంక నేరుగా ఈ టోర్నీకి అర్హత సాధిస్తాయి. 2024 టీ20 వరల్డ్ కప్ లో సూపర్ 8 కు అర్హత సాధించిన దేశాలు 2026 వరల్డ్ కప్ కు తమ బెర్త్ లు ఖాయం చేసుకున్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్ ఈ లిస్టులో ఉన్నాయి. పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్ సూపర్ 8 కు అర్హత సాధించకపోయినా ర్యాంకింగ్స్ పరంగా అర్హత సాధించాయి. దీంతో 20 జట్లలో ఈ 12 టీమ్స్ 2026 వరల్డ్ కప్ ఆడనున్నాయి. కెనడా కూడా అర్హత సాధించడంతో మిగిలిన 7 స్థానాల కోసం.. యూరప్ క్వాలిఫైయర్స్ నుంచి రెండు టీమ్స్, ఈస్ట్ ఏసియా పసిఫిక్ క్వాలిఫైయర్స్ నుంచి ఒక టీమ్, ఆసియా క్వాలిఫైయర్స్ నుంచి రెండు టీమ్స్, ఆఫ్రికా క్వాలిఫైయర్స్ టోర్నీ నుంచి రెండు టీమ్స్ అర్హత సాధిస్తాయి. 2007లో తొలిసారి టీ20 ప్రపంచ కప్ ప్రారంభమైంది. అప్పటి నుంచి పొట్టి సమరాన్ని రెండేళ్ల కొకసారి నిర్వహిస్తూ వస్తున్నారు. మధ్యలో కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా పడడం తప్పితే ప్రతి రెండు సంవత్సరాలకు ఐసీసీ ఈ టోర్నీ నిర్వహిస్తూ వస్తుంది. 2007, 2009, 2010, 2012, 2014, 2016, 2021, 2022, 2024లో టీ20 వరల్డ్ కప్ జరిగింది. గత ఏడాది జరిగిన 2024 టీ20 వరల్డ్ కప్ ను టీమిండియా గెలుచుకుంది. వెస్టిండీస్ లోని బార్బడోస్ వేదికగా ముగిసిన ఫైనల్లో సౌతాఫ్రికాపై 7 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది.

# పిక్‌టాక్ : నిజమైన అందాల నిధిని చూడండి



సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. పేరుకు తగ్గట్లుగానే అందాల నిధి ఈ అమ్మడు అనిపించే విధంగా చాలా అందంగా ఉంటుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోల కారణంగా ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 30 మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు ఇండస్ట్రీలో మాత్రం పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఈ అమ్మడు సక్సెస్ దక్కించుకున్నాడు. ఆ తర్వాత వరుస సినిమాలు వస్తాయని ఆశించినా కూడా అదృష్టం ఈ అమ్మడికి కలిసి రాలేదు. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో కెరీర్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వచ్చే నెలలో ఈ అమ్మడు నటించిన హరి హర వీరమల్లు సినిమా విడుదల కాబోతుంది. పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన ఈ సినిమాకు క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏ ఎం రత్నం ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాపై చాలా అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్ పాత్రకు మంచి స్పందన వస్తుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. అంతే కాకుండా ఈ అమ్మడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాసాబ్ సినిమాలో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమా కూడా ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ ఏడాదిలో ఈ అమ్మడికి అతి పెద్ద రిలీజ్‌లు ఉన్నాయి. ఈ రెండు సినిమాలతో టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా నిధి అగర్వాల్ మారడం ఖాయం అనే నమ్మకంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. ఆ ఫోటోలు ఈమె స్థాయిని మరింత పెంచుతున్నాయి. తాజాగా అందమైన తన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మరోసారి నిధి అగర్వాల్ వైరల్ అవుతోంది. నిజంగా అందాల నిధి ఈ అమ్మడు అంటూ ప్రతి ఒక్కరూ కితాబిచ్చే విధంగా ఈ అమ్మడి ఫోటోలు ఉన్నాయి అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఇంతటి అందాల నిధికి ఎందుకు ఇన్నాళ్లు సరైన బ్రేక్ పడలేదు అంటూ కొందరు కామెంట్ చేస్తూ ఉంటే, మరికొందరు మాత్రం ఈ ఏడాది ఈమెకు టర్న్ కావడం ఖాయం అంటున్నారు. ఇండస్ట్రీలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు, వీడియోలు చర్చనీయాంశం అవుతూ ఉంటాయి. అందాల నిధి అగర్వాల్‌కి ఇకపై గుడ్ టైం షురూ అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. ఎన్నో విధాలుగా అందాల నిధికి స్టార్ హీరోయిన్ అయ్యేందుకు అర్హతలు ఉన్నాయి. కానీ అదృష్టం మాత్రం ఈమెకు కలిసి రాలేదు. అయినా కూడా ఈ అమ్మడు ఇండస్ట్రీలో తన ప్రయత్నాలు చేస్తూ వస్తుంది. ముందు ముందు అయినా ఈ అమ్మడు ఇండస్ట్రీలో ముఖ్యంగా టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా చూడాలి.

బ్లాక్ డ్రెస్‌లో షామా సికిందర్ టైమ్‌లెస్ త్రోబ్యాక్



ఆంచల్ ముంజాల్ గోల్డెన్ బీచ్‌సైడ్ షూట్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వెలుగులు నింపింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com